తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 08-5-2024 | పేజీల్-12



# సికింద్రాబాద్‌పై నిర్లక్ష్యం

## మంత్రి కోమటిరెడ్డిపై వేణుగోపాల్ ఆగ్రహం

న్యూఢిల్లీ,మే7: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సికింద్రాబాద్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారని కాంగ్రెస్ అధిష్టానం మండిపడింది. వెంటనే సికింద్రాబాద్‌లో వ్యవహారాలు చూసుకోవాలని సూచించినట్లు సమాచారం. అలాగే నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ బాధ్యతను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి చూసుకుంటారని కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ స్థానాన్ని నిర్లక్ష్యం చేయటంపై ఇన్‌చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కెసి వేణగోపాల్ అసహనం వ్యక్తం చేశారు. అభ్యర్థి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన నిర్దేశిరచారు. నియోజకవర్గంలోనే ఉండి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యేలను, మంత్రులను సమన్వయం చేయటంలో సరిగా



వ్యవహారించడం లేదంటూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌పై కెసి వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం 'దిశా దశ' మార్చే ఈ ఎన్నికలను ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన ఆదేశించారురు. ఎమ్మెల్యేలు ఎవరూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించ వద్దని కెసి వేణగోపాల్ హెచ్చరించారు.

# దేవాదుల పంప్ హౌస్‌లో భారీ చోరీ?

ములుగు,మే7: ములుగు జిల్లాలోని దేవాదుల పంప్ హౌస్‌లో భారీ చోరీ జరిగింది. గత అర్ధరాత్రి సిబ్బందిని కత్తులతో బెదిరించి విలువైన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి బైక్స్‌పై వచ్చిన ఐదుగురు గుర్తుతెలియని దుండగులు కన్నాయిగూడెం మండలం సబ్ స్టేషన్ వద్ద ఉన్న దేవాదుల పంప్ హౌజ్ వద్దకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందిని కత్తులతో బెదిరించారు. అనంతరం పంప్ హౌస్‌లో కి వెళ్లి సిబ్బందిని నిద్ర లేపి వారిని పంప్ హౌస్‌లోకి తీసుకెళ్లి కాపర్? వైర్, ఇతర సామగ్రిని తీసుకెళ్లారు. సిబ్బంది ఫిర్యాదుతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## కాంగ్రెస్ ఎప్పుడూ

# రైతుపక్షపాతి



- అనుకున్న విధంగా రైతుభరోసా విడుదల
- నష్టపోయిన రైతులకు నిధులు జమ
- నిజాం షుగర్స్ తెరిపించే బాధ్యతమాదే
- బిజెపి కుట్రలను కనిపెట్టి ఓటేయాలి

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి పిలుపు**

నిజామాబాద్,మే7: ఇచ్చిన హామీలు నెరవేర్చదని బిజెపి రుజువు చేసిందని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు కొత్తగా 400 సీట్ల నినాదం ఎత్తుకుందని అన్నారు. దీనివెనక పెద్ద మతలబు ఉందని, రిర్వేషన్లు రద్దు చేసే కుట్రలకు బిజెపి తెరతీసిందని అన్నారు. జిల్లాలో ఆయన పలు ప్రాంతాల్లో ప్రచాం చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పడిందన్నారు. పంటపరిహారం నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరారని వారు కోరిన విధంగా తాము మార్పు చేసి చూపెడతామని త్వరలోనే నిజాం షుగర్స్ కర్మాగారాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి 60 రోజుల్లోపే ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్స్‌పై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కమిటీని వేశారని, ఆ పనిని తాము ప్రారంభించామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే మిగతా 2లో..



## అసమర్థ పాలన కాంగ్రెస్ను

# గెల్వనియొద్దు

## ముఖ్యమంత్రి మెదక్ జిల్లా ను తీసేస్తా అంటున్నాడు

- బీఆర్ ఎస్ అభ్యర్థి ని గెలిపిద్దాం
- మెదక్ జిల్లా కోసం ఉద్యమ చేద్దాం
- 150 కోట్లు పెట్టి చిన్న ఘన్ పూర్తి చేశాం
- బోనస్ 5 వందలు భోగసేనా...?
- చెల్లని రూపాయి రఘు నందన్
- ఆరు గ్యారంటీ లు ఇచ్చిన కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపెడుతుండు
- మెదక్ రోడ్ షో లో అధినేత మాజీ సిఎం కేసీఆర్

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :
మెదక్ ప్రజలు చైతన్య వంతులు బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి గెలిపించేందుకు మంచి తీర్పు ఇవ్వాలని మాజీ సిఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ 5 నెలల్లో తెలంగాణ ఆగమ అయ్యింది ఇష్టం వచ్చిన వాగ్దానాలు అమలు కాలేవని దుయ్యబట్టారు. రైతు బంధు ,మహిళాల కు 25 వందలు రాలేదా అంటూ వ్యాంగస్త్రాలు మిగతా 2లో..

# కాంగ్రెస్‌కు ఓటు

# కుటుంబ పాలనకే

## మీడియాతో బండి సంజయ్ ఆరోపణలు

కరీంనగర్,మే7: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కుటుంబ పాలనకు ఓటు వేసినట్లేనని భాజపా ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదో కాంగ్రెస్ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరతీస్తున్నారు. మోదీ తనను అరెస్టు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. అవినీతిని భాజపా ప్రభుత్వం సహించదు. కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడింది. ఇక్కడి డబ్బుతో విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. కాంగ్రెస్, భారాస నాణెలినికి బొమ్మాబొరుసుగా ఉన్నాయి. ఆస్తులు, అక్రమ సంపాదనపై చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా? హస్తం పార్టీ ఎక్స్‌పైరీ డేట్ అయిపోయింది. ఆ పార్టీ ఇప్పటివరకు చేసిన అవినీతి అక్రమాలు చాలు. కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు మోసపోవద్దు. అక్రమ సంపాదనతో గెలిచే ప్రయత్నం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు.



## అసమర్థ పాలన కాంగ్రెస్ను
# గెల్వనియొద్దు

మొదటిపేజీ తరువాయి..

విసిరారు. 30వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు.ఏమైంది అని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికలు ముందు 420/6 గ్యారేటీలు అమలు చేయలేదని ఆరోపించారు.మెదక్ లో ముఖ్యమంత్రి మెదక్ జిల్లా ను తీసేస్తా అంటున్నాడు. ఉండాలా వద్ద అంటూ ప్రజలను అడిగారు. అందుకే బీఆర్ ఎస్ అభ్యర్థి ని గెలిపిద్దాం,మెదక్ జిల్లా కోసం ఉద్యమ చేద్దాం. ఘన్ పూర్ అనకట్ట కోసం 150 కోట్లు పెట్టి ఆధునీకరణ చేశాం అన్నారు.100 పడకల ఆసుపత్రి ని మంజూరు చేయిస్తే ఆది 50 పడకలకు కుదించారని పేర్కొన్నారు. మెదక్ మున్సిపాలిటీ కి 50 కోట్లు రద్దు చేశారని అలాగే రామాయంపేట మున్సిపాలిటీ కి 25 వేల కోట్లు మంజూరు చేయిస్తే వాటిని కూడా రద్దు చేసారన్నారు. పదేళ్లలో నరేంద్రమోదీ .150 హామీలు ఇచ్చారు ఒక్కటైన అమలు కాలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ఎజెండాలో పేదల కన్నీళ్లు కష్టాలు ఉండవని ఏద్దేవా చేశారు. హాల్దీ వాగు పై చెక్యం డ్యాం లు నిర్మిచుకున్నాం.తెలంగాణ ఆత్మ గౌరవం కాపడుకోవలన్న బీఆర్ ఎస్ గెలవాలని కోరారు.మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదు, మద్దతు ధర,లేదు బోనస్ లేదు,రైతులకు శాపంగా ప్రభుత్వం పనిచేస్తుంది కనుక ఈ అసమర్థ పాలనను బొందపెట్టాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ గోదావరి నీళ్లను కర్ణాటక, మహారాష్ట్ర కు తరలిస్తుంటే మన పరిస్థితేంటి అని వాపోయారు. కాంగ్రెస్ మోసలనుండి రాష్టాన్ని కాపాడాలన్నా బీఆర్ ఎస్ రావాలి అని కేసీఆర్ అన్నారు.దుబ్బాకల చెల్లని రుపాయి మెదక్ లో ఎలా చెల్లుతుందని రఘు నందన్ పై సెటైర్ల్ వేశారు.వంద కోట్ల తో పేద విద్యార్థులకు సహాయం చేస్తాను అంటున్నా వెంకట్ రాంరెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు.రోడ్ షో లో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే లు సునీత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు శేరి సుభాష్ రెడ్డి,పారుక్ హుస్సేన్,జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి, పద్మ దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి, ఎర్రోళ్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎప్పుడూ
# రైతుపక్షపాతి

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమన్నారు. నిజాం షుగర్స్ కర్మాగారంపై కాంగ్రెస్ స్పష్టతతో ఉందని,గతంలో సైతం 2014, 18 సంవత్సరంలో తాము ప్రజలకు చెప్పామని, కానీ ప్రజలు నమ్మలేదని అన్నారు. అయినా ఓపిక పట్టామని, ఈ పర్యాయం ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని అందుకే నిజాం షుగర్స్ను ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలకు హామీ ఇచ్చిందని, ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని, రేవంత్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం పనులను చేపడుతూ ముందుకు వెళుతున్నదని అన్నారు. కర్మాగారం ప్రారంభించాక నష్టాలు రాకుండా చూసేందుకు దిగుబడులు పెంచాలని, నాణ్యమైన విత్తనాలను తీసుకురావాలని, ఈ అంశంపై వ్యవసాయ శాఖ నిపుణులతో చర్చిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు బంధును ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు

. కేంద్రంలోని బిజెపి రైతుల గురించి ఏరోజు ఆలోచించలేదని, నిజాం షుగర్స్పై బిజెపి ఇప్పటికీ స్పందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్కు చిత్తశుద్ధి లక్ష్యం, సంకల్పం ఉన్నాయని, అందువల్లే ఫ్యాక్టరీని తెరిపించడమే ప్రధాన లక్షంగా ముందుకు వెళుతున్నామన్నారు. రైతులు అన్ని విధాలా సహకరించాలన్నారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేపడుతామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందుకే 400 కావాలని కోరుతున్నారు. దేశంలో 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు బీజేపీ కుట్రపన్నుతున్నదని విమర్శించారు. అయితే రిజర్వేషన్ల ద్వారానే ఎస్సీలు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయన్నారు. దేశంలోని సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో నలిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం ప్రజలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వనరులను అన్ని వర్గాల ప్రజలకు చేరవేయడమే అసలైన రాజ్యాంగ స్ఫూర్తి అని పేర్కొన్నారు. సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్కు ఓటు వేయాలని పేర్కొన్నారు.

# అబద్ధాల బీఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మకండి

- వనపర్తిలో ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదు
- ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోంది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, మే 07 (ప్రజా జ్యోతి):

పదేళ్లు కేంద్రంలో పదవిలో ఉన్న బిజెపి, పదేళ్లు రాష్ట్రంలో పాలనలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు కేవలం అబద్ధపు హామీలతో పబ్బం గడుపుకున్నారే తప్ప నిరుపేదల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఇలాంటి అబద్ధపు పార్టీలను ఎవరు కూడా నమ్మకూడదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విమర్శించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో



నిర్వహించిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపు, 500 లకే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, లాంటి పథకాలను అమలు అమలు చేశామన్నారు. రైతు భరోసా పంట సహాయం తో పాటు ఆగస్టు 15 నాటికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా అమలవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని ఆయన అన్నారు. రానున్న ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేను ప్రతి నిరుపేద కుటుంబానికి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. 12% రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిన పార్టీలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, టిపిసిసి జర్నల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, వైస్ చైర్మన్ ఖలీద్ సైసుర్ల, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు నక్క రాములు, సత్యం సాగర్, ఎల్ఐసి కృష్ణ, బ్రహ్మం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాసుగౌడ్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల రోజు పీ.ఓ, ఏ.పి.ఓ లు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

## సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా

**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఎన్నికల విధులకు సంబందించి పి. ఓ., ఏ.పి.ఓ లు ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, పోలింగ్ రోజున



తమ విధులను సజావుగా నిర్వహించాలని సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా అన్నారు.మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎన్. టి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పి.ఓ, ఏ.పి. ఓ లకు ఏర్పాటు చేసిన రెండవ విడత శిక్షణ శిబిరాన్ని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ తో కలిసి సందర్శించారు.

పి. ఓ ఏ.పి.ఓ.లకు కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనల మేరకు పోలింగ్ రోజు విధులు నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూఎన్నికల నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ అధికారులు ఈ.వి.యం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా ఈ.వి.యం.లలో నమోదైన ఓట్ల వివరాలు ఫారం 17 సి, పి.ఓ.డైరీ, పి. ఓ.రిపోర్ట్ సరిగా జాగ్రత్తగా పూరించాలని తెలిపారు. పోలింగ్ కు ముందుమాక్ పోల్ నిర్వహించి క్లియర్ చేసిన తర్వాతే నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని అన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఆఖరు ఓటరు ఓటు వేసిన తర్వాత కంట్రోల్ యూనిట్ క్లోజ్ బటన్ నొక్కి పోల్ ను ముగించాలని అన్నారు.శిక్షణకు గైర్హాజరు అయిన వారి కోసం నేడు ( మే 8 వ తేదీన) శిక్షణ ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. పోలింగ్ శాతం నివేదిక ప్రతి రెండు గంటలకు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రవీందర్, మాస్టర్ అధికారులు, పాల్గొన్నారు.

# రాహుల్ సభను విజయవంతం చేయాలి

## జిల్లా పార్లమెంట్ పరిశీలకులు, ఎంపీ సురేష్

**మెదక్,నర్సాపూర్ ప్రజాజ్యోతి :**

మెదక్ పార్లమెంట్ ఎన్నికలప్రచారంలో భాగంగా ఈనెల 9న నర్సాపూర్ పట్టణంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యే సభను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా పార్లమెంటు పరిశీలకుడు, కేరళ రాష్ట్ర చెంగునూరు ఎంపీ సురేష్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల -సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దేశంలోని రాయి బరేలి, వాయినాడు ఎంత ముఖ్యమో మెదక్ పార్లమెంటు సీటు సైతం అంతే ముఖ్యమని, ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచి ఇందిరా గాంధీ ప్రధానమంత్రి అయ్యారని ఆయన అన్నారు.



బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంటు నుంచి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాడని పేర్కొన్నారు. 9న సాయంత్రం నాలుగు గంటలకు రాహుల్ గాంధీ సభ ప్రారంభమై ఐదున్నర గంటలకు తిరిగి వెళ్లిపోనున్నట్లు తెలిపారు. కావున మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి మూడు గంటల వరకు పెద్ద ఎత్తున ప్రజలు సభా స్థలికి చేరుకోవాలని కోరారు. రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షి బుధవారం నర్సాపూర్ కు వచ్చి రోహుల్ గాంధీ సభ ఏర్పాట్లను పర్యవేక్షించనట్లు తెలిపారు. సమావేశంలో నిజాంబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడం బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మణిదీప్, ఆంజనేయులు, హరీష్ వర్ధన్ తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ

వనపర్తి టౌన్, మే 07 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణం 27 వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీదేవితో పాటు వినోద్, శివలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ



తీర్థం పుచ్చుకున్నారు. వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ.. గతంలో కౌన్సిలర్ గా ఉన్నామే తప్ప ఎక్కడ ఎలాంటి గౌరవానికి నోచుకోలేదని వారు వాపోయారు. కౌన్సిలర్ ప్రమేయం లేకుండానే పనులు కొనసాగేవని ప్రశ్నించేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఇందిరమ్మ రాజ్యంలో ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకునే బాధ్యత తాను తీసుకుంటానని కౌన్సిలర్ కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త, కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లోనే బీజేపీని వీడి సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

### మాకు మాయ మాటలు చెప్పి బిజెపి కండువా కప్పారు

### సొంత గొట్టికి రావడం సంతోషంగా ఉంది

**సిర్గాపూర్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం రోజు టేక్మాల్ లో జహరాబాద్ ఎంపీ



అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన విషయం తెలిసిందే. బీజేపీని వీడి రెండు రోజుల్లో అనగా మంగళవారం నాడు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ మాకు మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లి బిజెపి కండువ కప్పి మమ్మల్ని బదలము చేయడానికి ప్రయత్నమ్ చెశారు. మా మనస్ఫూర్తిగా బిజెపి కండువా కప్పుకోలేదని ఒత్తిడి వల్లే కప్పుకున్నామని తెలిపారు. రైతులకు మంచి చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి కోసం పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీని వదలబోమని బ్రతికినా చచ్చిన బి.ఆర్.యస్ పార్టీలోనే కొనసాగుతామని తెలిపారు. పార్టీలో తిరిగి చేరిన వారు బి. హన్మంత్ రెడ్డి, సిహెచ్.మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ శాంసన్, ఎం.భూమిరెడ్డి, జక్కుల రమేష్, కె.అహ్మద్ సాబ్, జంపాల.బాలయ్య,. అబ్బు సాబ్, బాబా సాబ్, బెగరి రాములు, వార్డ్ మెంబర్ మహేష్, యువ నాయకులు ముత్తు, వంశి, బాలు, సంగమేశ్వర్, ప్రసాద్ లు చేరారు. వారితో పాటు సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ పాటిల్, సంగ్యం సర్పంచ్ రవీందర్ పాటిల్, కద్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం, ఆరూరి రమేష్‌లు దళిత ద్రోహులు .. వారికి ఓట్లేయొద్దు..!

### బీజేపీకి ఓటేస్తే దళితుల రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం

### ఎంపీగా గెలిపిస్తే సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

### పాలకుర్తి ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో వరంగల్ స్వతంత్ర ఎంపి అభ్యర్థి మంద నరేష్

పాలకుర్తి, మే 07(ప్రజాజ్యోతి): ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గమైన వరంగల్ లోక్ సభకు పోటీచేస్తున్న దళిత ద్రోహుల అభ్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేయొద్దని వరంగల్ లోక్ సభ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తండ్రయిన శ్రీహరి పచ్చి దళిత ద్రోహి అని సమాజం గుర్తించిందన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్క దళిత నాయకుణ్ణి ఎదుగనీయకుండా అణగదొక్కాడని విమర్శించారు. ఆయన వారసత్వాన్ని పుణికిపుచుక్కున్న కావ్య దళిత ద్రోహి అన్నారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తానన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటతప్పి ఆయన, ఆయన పార్టీ దళిత ద్రోహిగా నిలిచిందాన్నారు. మనుధర్మంతో హిందుత్వ పార్టైన బీజేపీకి ఓటేస్తే దళితుల రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం పొంచిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతంత్ర వరంగల్ పార్లమెంట్ చరిత్రలో ఎన్నికైన ఎం పీలు దళిత వర్గాలకు ఏమాత్రం అభివృద్ధి, సామాజిక న్యాయం సమకూర్చలేదని విమర్శించారు. కేయూలో రీసెర్చ్ స్కాలర్గా, దళిత ఉద్యమ, సామాజిక ఉద్యమ కారుడినైనా నేను ఈ లోక్ సభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తన గుర్తు కూలర్ పై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నేను గెలిస్తే విద్యా , వైద్యం,దళిత,




బహుజనుల హక్కుల, సమగ్రాభివృద్ధి సాధనకు కృషి చేస్తానని బలంగా హామీ ఇచ్చారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి: చల్లా వంశీచంద్ రెడ్డి

**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు



కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. మంగళవారం అమిస్తా పూర్ 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబ్ అలీఖాన్ తో కలిసి వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచార సరళిని, ప్రభుత్వ పథకాల అమలు తీరును అయన అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం వారితో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలే గెలుపే లక్ష్యంగా బూత్, వార్డు స్థాయిలతో గ్రామ,మండల స్థాయిలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రావాల్సిన మరిన్ని ప్రజాభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రతి గడపను తడుతూ, ప్రతి ఓటరును కలుస్తూ ప్రచారాన్ని విస్తృతం చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతులందరూ ప్రజా పాలనలో సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి తపించి రైతుబంధు, పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం హర్షనీయమని అయన పేర్కొన్నారు. గ్రామాలలో కార్యకర్తలందరూ అప్రమత్తంగా ఉంటూ బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని అయన తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూరు వైస్ చైర్మన్ కేంద్యాల శ్రీనివాస్, నాయకులు రామన్ గౌడ్, నరేందర్, దిలీప్, ఆనంద్, తిరుపతయ్య, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి డబ్బు రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల లోని తన ఇంటిని కేంద్రంగా చేసుకొని బూతు కమిటీ మీటింగ్ పేరుతో ప్రతి బూతుకు 50 వేల రూపాయల చొప్పున పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్య యుతంగా సాగాల్సిన ఎన్నికలను అవినీతిమయం చేస్తూ డబ్బు రాజకీయాలకు తెరలేపుతున్నాడని ఈ డబ్బు రాజకీయాలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ఎలక్షన్ కమిషన్, పోలీసు యంత్రాంగం ఇతనిపై చర్యలు తీసుకోవాలని అతని ఇంటిని సోదా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు అధ్యక్షతన చేర్యాల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రజాస్వామ్య యుతంగా, అవినీతిరహితంగా సజావుగా సాగే ఎన్నికల ను కలుషితం చేసేందుకు సోమవారం రోజున కొమ్మూరి ప్రతాపరెడ్డి తన ఇంటిని కేంద్రంగా చేసుకొని బూతు కమిటీ సభ్యుల మీటింగ్ పేరుతో డబ్బులు, మందు పంపిణీ చేపట్టి ఎన్నికలను కలుషితం చేయాలని చూస్తున్నాడని దీనిపై పోలీసు యంత్రాంగం పట్టించుకోవాలని, యదేచ్ఛగా, బహిర్గతంగా తన ఇంటిని కేంద్రంగా చేసుకొని విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే కాకుండా 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు, మందు పంపిణీ చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని అడ్డుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నాం. చేర్యాల ప్రాంతంలో ఎన్నికలను కలిసితం చేసే కొమ్మూరి ప్రతాపరెడ్డి రాజకీయాలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఇతనిపై అప్రమత్తంగా ఉండాలని




ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, అరుణ్ కుమార్ దాసరి ప్రశాంత్ ,ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# కారు వీడి చేతులో చేతేసిన మాజీ వార్డు సభ్యులు తిగుళ్ల జానయ్య

గజ్వేల్ ములుగు 07(ప్రజాజ్యోతి )సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని మంగళవారం రోజు నిర్వహించిన కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థినీలం మధు . సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి. సిద్దిపేట జిల్లా మహిళ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి.మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమ్ రెడ్డి. ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు తిగుళ్ల జానయ్య. వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానం చేయడం జరిగింది. వారు మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేస్తూ పంద్రాగస్టు లోపు 6 గ్యారంటీలు పక్క అమలు చేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

## రఘు నందన్ రావు గెలిపించాలి

**అవినీతి బి ఆర్ ఎస్ అక్రమాల కాంగ్రెస్ కు ఓటేయ్యొద్దు**

జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ ప్రజాజ్యోతి :** హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్నర్ మీటింగ్లో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన





జరిగే ఎన్నికలు భారత ప్రధాన మంత్రిని ఎన్నుకోనే ఎన్నికలు కావున నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా చేయడానికి మన మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు కు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలు అవనీతి మరియు కాంగ్రెస్ పార్టీ చేసిన అక్రమాలు స్కాములు మరి దేశ అభివృద్ధి జరగాలంటే మన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే మన నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి సారథ్యంలో రఘునందన్ రావు యొక్క కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఘనాపూర్ సీనియర్ నాయకులు శ్రీపాద వల్లభ మండల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గచ్చుబాయి వెంకటేష్ గౌడ్

**మర్కూక్ మే 07(ప్రజాజ్యోతి )** ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నీ గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ,కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందాం అని మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గచ్చుబాయ్ వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజున



విలేకరుల సమక్షంలో వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ దే అని బీసీ బిడ్డ అయినటువంటి నీలం మదును గెలిపించుకునే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని అన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ నీ గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ద్వారా ప్రజల నిత్యావసర సరుకుల నుంచి దోచుకుంటూ,కాకుల దగ్గర దోచి గద్దలకు పెట్టినట్లు వ్యవహరిస్తుంది అని అన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ చేసిన దారుణాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ఈ ఆరు రోజుల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపు కోసం కరపత్రాలు పంచుతూ కృషి చేయాలని అన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానం మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్లమెంట్ స్థానాలు భారీ మెజారిటీతో గెలవబోతుందని,మెదక్ ప్రజలు,రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ స్థానాలన్ని గెలిపించి రాహుల్ గాంధీ కి బహుమతి గా ఇవ్వబోతున్నారని అన్నారు.

# బిజెపి శ్రేణుల ఇంటింటా ప్రచారం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** మంగళవారం సిద్దిపేట పట్టణంలో 6,26 వ వార్డుల్లో మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం సిద్దిపేట బిజెపి శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం , ప్రజల కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్ణయాలతో దేశంలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. దేశ ప్రజలు హితం కోసం ప్రధాని మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్, సిద్దిపేట ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ తొడుపునూరి వెంకటేశం, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కెమ్మసారం సంతోష్ కుమార్, పిట్ల నరేష్, బొడ్డు సునీల్, బిజెపి జిల్లా కార్యదర్శి బొమ్మగోని పద్మ, మాజీ కౌన్సిలర్ బాసం గారి వెంకట్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు లక్కర్స్ కృష్ణ,చెంది సత్యనారాయణ, గుండం లక్ష్మారెడ్డి, సిద్దిపేట పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు దొంతుల సురేష్, వీరారెడ్డి, పట్టణ కార్యదర్శి కాసనగొట్టు సంతోష్ కుమార్, బిజెపి సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి యాదమ్ రావు,సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి భోగి శ్రీనివాస్, పాంపడిగే వేణు,జక్కుల వెంకటేశం, వినోద, లింగం, బోదాసు కనకరాజ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

-మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపిస్తాం

-బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు రాంపల్లి సతీష్.

**రాయపోల్ మే 7 (ప్రజా జ్యోతి):** మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంపల్లి సతీష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపొందడం ఖాయమని, ఆయనకు ఉమ్మడి మెదక్ జిల్లాతో 20 సంవత్సరాల అనుబంధం ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా పిడి, జాయింట్ కలెక్టర్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పనిచేయడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలతో సత్సంబంధాలు పరిచయాలు ఉన్నాయన్నారు.



ఉమ్మడి మెదక్ జిల్లాలో వెంకటరామిరెడ్డి వివిధ హోదాలో పనిచేసి ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందన్నారు. వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. డిసెంబర్ 9 న అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టి తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ రక్షకుడని ప్రజలు నమ్ముతున్నరని,బస్ యాత్ర చేపట్టిన కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని వారి సమస్యలను మొరపెట్టుకుంటున్నారన్నారు. అలాగే గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏం లేదన్నారు. అంగు ఆర్భాటాలు ప్రచారాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. విదేశీ బ్యాంకులలో ఉన్న నల్లధనం వెనక్కి తీసుకువచ్చి ప్రజలకు ఒక్కొక్కరికి 15 వేలు జమ చేస్తామన్నారు. అబద్ధం హామీలు ఇస్తున్న బిజెపి రాజకీయం చేస్తున్న బిజెపికి చరమగీతం పాడాలన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అలాంటి బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలను పాతరేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని రాంపల్లి సతీష్ అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్న రాయపోల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**రాయపోల్ మే 7 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పాలనలోనే కరువు కరెంట్ కష్టాలే తప్ప చేసింది ఏం లేదని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించి సేవ చేస్తారని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు హరిగోసపడుతున్నారని, 420 హామీలు, ఆరు గ్యారెంటీలంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఏ ఒక్క హామీని కానీ ఏ ఒక్క గ్యారెంటీని కానీ పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రిని అని మర్చిపోయి బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు. కేసీఆర్ ను బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటి వరకు రైతులకు రైతు బంధులేదని, 24 గంటల కరెంటు లేదని, పంట పొలాలు ఎండిపోతున్న ప్రాజెక్టుల నుంచి నీళ్లు విడుదల చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే కరెంటు కష్టాలు, రైతుల గోసలు అని ప్రజలకు అర్థమైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ మాత్రమే రక్షకుడని పేర్కొన్నారు. వెంకటరామిరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉందని సొంత నిధులతో 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేస్తానని ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి ఒక్క రూపాయికే అద్దెకిస్తానని ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రజాసేవ చేయడానికి ఉన్నతమైన కలెక్టర్ పదవిని వదిలి రాజకీయాల్లోకి వచ్చాడని అలాంటి విద్యావంతుడిని గెలిపించుకొని




మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందామన్నారు. కావున ప్రజలందరూ వెంకటరామిరెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగరబోయిన కనకయ్య, ఇప్ప ప్రభాకర్, కుమ్మరి రాజు, గడ్డమీది భాస్కర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నీలంమధును భారీ మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా మంగళవారం సిద్దిపేట పట్టణం లోని 31, 32 వ వార్డు లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అమలుచేసిన గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరిస్తూ, 1 వ నంబర్,చెయ్యి గుర్తు మీద ఓటు వేసి నీలం మధు ముదిరాజ్ ని గెలిపియ్యాలని కోరారు



## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

### రక్తదానం చేసిన రాయపోల్ గ్రామ యువకుడు బ్యాగరి శ్రీకాంత్

**రాయపోల్: మే 7 (ప్రజా జ్యోతి):**
రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేసి ప్రాణ సంజీవనిగా నిలుద్దామని బ్యాగరి శ్రీకాంత్ అన్నారు. లక్ష్మక్క పల్లి ఆర్విఎంహా ఆస్పత్రిలో రక్తంహాఅత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి బ్యాగరి



శ్రీకాంత్ రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరేహాఅత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తేహా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. తలారి గౌరయ్య బిడ్డ డెలివరీ కోసం రక్తం అవసరముందని డాక్టర్లు చెప్పగానే రాయపోల్ గ్రామానికి చెందిన బ్యాగరి శ్రీకాంత్ కు ఫోను చేయగానే వెంటనే వెళ్లి రక్తదానం చేశాడు ఇప్పటివరకు నాలుగు ఐదు సార్లు ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలనహాఎలాంటి అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు.

## పేదల కష్టాలు తెలిసిన నాయకుడు నీలం మధు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంగళవారం దుద్దెడ, వెలికట్ట, గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తూ, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఓటు



వేయాలని ప్రజలను కోరారు. సామాన్యమైన కుటుంబంలో పుట్టి, చాలామంది పేద ప్రజలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించి, పార్టీ కోసం కష్ట పడినందున మధుకు కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చిందని తెలిపారు. పేదల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు నీలం మధు అని, చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, అధ్యక్షుడు లింగారావ్, మహదేవ్, మల్లికార్జున్, దుద్దెడ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అఖిల్ యాదవ్, వెలికట్ట ప్రెసిడెంట్ పెరుగు తిరుపతి, రవీంద్రనగర్ ప్రెసిడెంట్ మంద కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సాలయ్య, నాయకులు చిన్న శ్రీనివాస్, నూరొద్దీన్, ప్రతాప్ చందర్, శ్రీనివాస్ గౌడ్, అరే వెంకటి, భాస్కర్ గౌడ్, చారి, కనకరావు, రాజు, గున్నాల కృష్ణమూర్తి, కర్ణాకర్, మిద్దె శంబయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపించండి.. మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేస్తా

### పట్నం సునీత మహేందర్ రెడ్డి

**మల్కాజిగిరి, మే 7, (ప్రజాజ్యోతి):** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేతి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించండి, మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె, కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవ ర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి లాలాగూడ రైల్వే వర్క్ షాప్ ఆవరణలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె, అక్కడి ఉద్యోగులను కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం వారి మద్దతును కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాల ను చూసి ఈ నెల 13న జరిగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహి ళలకు ఉచిత బస్సు సౌక ర్యం కల్పించిందని చెప్పా రు. గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సంతృ ప్తిగా ఉన్నారని చెప్పారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపో యిన సంక్షేమ పథకాల న్ని, ఎన్నికల ఫలితాల అనంతరం అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అందచేస్తుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డిని గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్, సీనియర్ నాయ



కులు చంద్రశేఖర్,సీఎల్ యాద గిరి,ఎస్ ఆర్ ప్రసాద్, నాగేందర్ గౌడ్, కొండ గౌడ్, బి కే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్,వైనాల ప్రవీ ణ్, ఉమేష్ సింగ్ తదితరు లు పాల్గొన్నారు

## దేశం కోసం పని చేస్తున్న 'నరేంద్ర మోదీ'కి మద్దతు ఇవ్వండి

### -కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

**మౌలాలి, మే 7, (ప్రజా జ్యోతి):** దేశ కోసం చిత్త శుద్ధితో పని చేస్తున్న ప్రధాని



నరేంద్ర మోదీకి సంపూర్ణ మద్దతు నిచ్చి, ఈ ఎన్నికల్లో మరో మారు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని ఆశీ ర్వదించాలని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. సోమ వారం రాత్రి ఆర్ కే హౌసిం గ్ సొసైటీలో రాధాబాయి ఆధ్వర్యంలో నిర్వహిం చిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు కార్పొ రేటర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ...ఈ నెల 13 వ తేదీన జరగబోయే మల్కా జిగిరి పార్ల మెంట్ ఎన్ని కల్లో కాలనీవాసులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎండ ఉన్న , వాన పడినా సరే దేశ భవిష్యత్తు కోసం కొంత సమయం కేటాయించి, మీ సమీప పోలింగ్ కేంద్రానికి వెళ్ళి అమూల్య మైన మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజి గిరి సమగ్రాభివృద్ధి కోసం 'కమలం పువ్వు' గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుని, ప్రధాని నరేంద్ర మోడీకి మద్ద తుగా పార్లమెంట్ కు పంపుదామన్నారు. విదే శాల్లో ఉండి రిమోట్ కంట్రోల్ తో పని చేసే పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన వక్త నారాయణమూర్తి మాట్లా డుతూ..ప్రధాని నరేంద్ర మోడీతోనే భారత దేశా నికి నేడు ప్రపంచ వ్యాప్తం గా మంచి గుర్తింపు లభిం చిందన్నారు. భారతీయు ల సంస్కృతి సంప్రదా యాలను, స్వాభి మానా న్ని గుర్తించిన పార్టీ బిజెపి అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, ప్రచార కమిటి చైర్మన్ లింగారావు, కాలనీ అధ్య క్షుడు పోశెట్టి,బీజేపీ సీని యర్ నాయకులు పూల పల్లి జగదీష్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, వెంకటేష్ ,శివ, మురళి తో పాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

### చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

**వికారాబాద్ మే 07(ప్రజా జ్యోతి):** పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక్ సూచించారు. పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి ఈవీఎంల స్ట్రాంగ్ రూం, మేరీనాట్ పాఠశాలలో నిర్వహిస్తున్న కమిషనింగ్, ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరం మేరకు అదనంగా సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఈవీఎం లతో పాటు బ్యాలెట్ యూనిట్లు అదనంగా ఉండడంతో పాటు ఎన్నికల సామాగ్రి ఉన్నందున కూలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఈవిఎంల పంపిణీ రోజున అన్ని మౌలిక సదుపాయాలతో పాటు బట్టర్ మిల్క్ సమృద్ధిగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను సందర్శించి ఫెసిలిటీషియన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను రిటర్నింగ్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలనిఅధికారులకు సూచించారు. ముందుగా చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి శశాంక్ కు వికారాబాద్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జెడ్పి సీఈఓ సుధీర్, డిఆర్డిఓ



శ్రీనివాస్ లు పుష్పగుచ్చాలతో స్వాగతించారు. రిటర్నింగ్ అధికారి పర్యటనలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఫెసిలిటేషన్ కేంద్రం నోడల్ అధికారి సాజిదా బేగం, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బొంకూర్ లో ఇంటింటి ప్రచారం

### -కాసానీ జ్ఞానేశ్వర్ గెలుపు కోసం బీసీలు ఏకమవ్వాలి

**తాండూర్ మే 7 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బొంకూరు గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజ్వార్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు బోయిని శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ బీసీ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలన్నారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా నిలవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో గొల్ల విజయ్, బూర్గుపల్లి మొగులప్ప, బోయిని నర్సిములు, నీరటి మల్లప్ప, పిట్ల బాలప్ప, అశోక్, రాములు, యాదప్ప తదితరులు ఉన్నారు.

# భారీ మెజారిటీతో అరుణమ్మని గెలిపించాలి

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరామిరెడ్డి

కోడంగల్ మే 7 ప్రజా జ్యోతి న్యూస్::
డీకే అరుణమ్మ భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రామ్ రెడ్డి. గోషామాల్ ఎమ్మెల్యే



రాజసింగ్ లు అన్నారు. కోడంగల్ లోని పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మంగళవారం మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రామ్ రెడ్డి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లతో కలిసి కోడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ కు రేవంత్ రెడ్డి సేవచేసి. అభివృద్ధి చేసి ఎమ్మెల్యే కాలేదని కోడంగల్ కు ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. కోడంగల్ రేవంత్ రెడ్డికి అడ్డ. గడ్డ రెండు కావన్నారు. రేవంత్ రెడ్డి ని అచ్చంపేటలో వెలగొడితే కోడంగల్ కు ఇలిటం వచ్చాడన్నారు. పాలమూరు రైతుల గురించి పాలమూరు ప్రజల గురించి ఏనాడైనా మాట్లాడాడు లేదా పోరాటం చేశాడా అన్నారు. జడ్పిటిసి మాట్లాడే మాటలే తప్ప ముఖ్యమంత్రి హోదా మాటలు మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. డీకే అరుణమ్మ మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాల నుండి రాజకీయాలలోనే ఉన్నామని అప్పుడు ఇప్పుడు అదే స్థితిలోనే ఉన్నామని నిన్న గాక మొన్న వచ్చిన నీవు కోట్ల



అధిపతి ఎలా అయ్యావని నిలదీశారు . రాజాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గాని మైనారిటీల కోసమే పనిచేస్తుందని మన కోసం మన హిందూ సమాజం కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని దేశభద్రత అకుంఠిత దీక్ష దక్షుడైన ప్రధానమంత్రి మోడీ కోసం భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నారాయణపేట జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి కొడంగల్ మండల అధ్యక్షుడు టౌన్ అధ్యక్షుడు పలు మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష కార్యదర్శులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ బిజెపి పనైపోయింది

## మోత్కూర్ ప్రచార సభలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి

## పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

## చేవెళ్ళ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలి-టిఆర్ఆర్

**దోమ మే 7 (ప్రజా జ్యోతి) :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండలంలోని మోత్కూర్ గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన ప్రచార సభలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్



టి.రామ్మోహన్ రెడ్డి మరియు దోమ మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మోత్కూర్,నాచారం,మైలారం,గొడుగోనిపల్లి,పాలేపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమము మొదటగా మోత్కూర్ గ్రామంలోని కొత్త కాలనీ నుండి ర్యాలీ గా హనుమాన్ టెంపుల్ దగ్గర కు వచ్చి అక్కడ దేవాలయం లో కొబ్బరి కాయ కొట్టి అనంతరం ర్యాలీ గా పంచాయితీ కార్యాలయం వరకూ వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడం జరిగింది.ఈ సభ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కొనసాగింది.ముందుగా ఈ సభ ను ఉద్దేశించి మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుండి 25 వేల పైచిలుకు మెజారిటీ తో గెలుపొందిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా మే 13 న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి అయిన డాక్టర్ జి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయి.మిగతా కొన్ని పథకాలకు ఎలక్షన్ కోడ్ వల్ల బ్రేక్ పడింది అవి కూడా ఈ ఎన్నికలు అయిపోగానే రేవంత్ రెడ్డి సర్కార్ పక్కాగా అన్నీ ఖచ్చితంగా అమలు చేసి తీరుతుంది కావున ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.పదేండ్లు రాష్ట్రం లో అధికారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇళ్ళైన కట్టి ఇచ్చిందా అని ప్రశ్నించారు.కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు,భూములు ఇచ్చిందనే వాస్తవం ప్రజలు గుర్తించుకోవాలన్నారు.అలాగే ఈసారి గనుక కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎస్సీ ఎస్టీ ఓబీసిలకు ఉన్న రిజర్వేషన్లు అన్ని కూడా రద్దు చేస్తామని చెప్తా ఉన్నారు అదేవిధంగా మన రాజ్యాంగని కూడా రద్దు చేస్తామని చెప్తా ఉన్నారు ఈ రిజర్వేషన్లు అన్ని రద్దు చేస్తే పేదవారికి ఎలా న్యాయం జరుగుతుంది.కావున దయచేసి ఇలాంటి అహంకార,నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని సూచించారు.తర్వాత కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 600 పైగా ఇండ్లు మన మోత్కూర్ గ్రామంలో పేదవారికి కట్టి ఇచ్చింది కానీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వము ఒక్క ఇల్లు కూడా మనకు కట్టి ఇవ్వలేదు,అలాగే కొత్త పెన్షన్లు గాని కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని చెప్పారు.తర్వాత మొగులయ్య మాట్లాడుతూ మోత్కూరు గ్రామం నుండి బండెల్కిచెర్ల మరియు కామన్ పల్లికి ఉన్న మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా వేయాలని చెప్పి ఎమ్మెల్యే ని కోరారు.అదేవిధంగా బిఆర్ఎస్ బిజెపి పని అయిపోయింది కావున కాంగ్రెసు పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.తరువాత చంద్రకాంత్ మాట్లాడుతూ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తర్వాత మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు ఎవ్వరు కూడా బిజెపి బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకుండా కాంగ్రెస్కు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు,మోత్కూర్ గ్రామ ప్రజలకు ఏది అవసరం ఉన్న నేను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి మీ పనులన్నీ చేసి పెట్టే బాధ్యత నాది అని చెప్పి మాట ఇచ్చారు.తరువాత దోమ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాలామంది ప్రసంగించారు.అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఎలాగైతే అసెంబ్లీ ఎన్నికల్లో 25 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారో దానికంటే కంటే రెండింతలు మెజారిటీ తో రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అదేవిధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ కచ్చితంగా చేస్తామని మాట ఇచ్చారని చెప్పారు.పది ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుచేసి పోయింది అని చెప్పారు.అదేవిధంగా కేసీఆర్ కుటుంబమంతా కూడా అన్ని అవినీతి అక్రమాలు చేసి ఇప్పుడు కేసీఆర్ కూతురైన కవిత తిహారు జైల్లో ఉందని చెప్పారు.ఈ ఎలక్షన్లో అయిపోగానే కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కూడా జైలుకు వెళ్తారని చెప్పారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది దానికి ఓటు వేస్తే అది మురిగిపోయినట్లే అని చెప్పారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మొత్తం అబద్దాల ప్రభుత్వం 2014 ఎన్నికల్లో మోడీ ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పి జన్ధన్ ఖాతాలు ఓపెన్ చేసి 15 రూపాయలు కూడా ఇప్పటివరకు వేయలేదని చెప్పారు.అలాగే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పినా మోడీ ప్రభుత్వం కేవలం 7 లక్షల ఉద్యోగులు మాత్రమే ఇచ్చిందని చెప్పారు.అలాగే పేదవారికి ఒక్క ఇల్లు కూడా కట్టివలేని ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలని చెప్పి ప్రశ్నించారు కావున దయచేసి బిజెపి బిఆర్ఎస్ ను ఇక మరిచిపోండి కాంగ్రెస్ కు మీ ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# షెట్కార్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

**అందోల్, మే 07 (ప్రజాజ్యోతి):**
మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు కన్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నాయకులు గ్రామంలోని ప్రతీ ఓటరును కలుస్తూ కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కార్ ను గెలిపించడం కోసం చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ



మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మన నాయకుడు దామోదర రాజనర్సింహ గెలిచిన వెంటనే మన గ్రామ అభివృద్ధి కొరకు 15లక్షల రూపాయల పనులను మంజూరు చేసారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మంత్రి ఆశీస్సులతో గ్రామంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని, గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో ముడొందల పైచిలుకు మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ మెజారిటీని నాలుగువందలు దాటించి, గ్రామంలో మరోమారు కాంగ్రెస్ బలం చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తెనుగు మహిపాల్, సురేష్ రావు, పార్టీ గ్రామ అధ్యక్షులు వీరన్న, మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బాలయ్య, ఎం.క్రిష్ణ, ఎచ్.వెంకట్ రెడ్డి, రమేశ్ గౌడ్, గ్రామ యువజన కాంగ్రెస్ అద్యక్షులు బాల్ రాజ్, నాయకులు ఏసు, మాణయ్య, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


# షెట్కార్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

అందోల్, మే 07 (ప్రజాజ్యోతి):
మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు కన్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నాయకులు గ్రామంలోని ప్రతీ ఓటరును





కలుస్తూ కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కార్ ను గెలిపించడం కోసం చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మన నాయకుడు దామోదర రాజనర్సింహ గెలిచిన వెంటనే మన గ్రామ అభివృద్ధి కొరకు 15లక్షల రూపాయల పనులను మంజూరు చేసారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మంత్రి ఆశీస్సులతో గ్రామంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని, గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో ముడొందల పైచిలుకు మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ మెజారిటీని నాలుగువందలు దాటించి, గ్రామంలో మరోమారు కాంగ్రెస్ బలం చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తెనుగు మహిపాల్, సురేష్ రావు, పార్టీ గ్రామ అధ్యక్షులు వీరన్న, మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బాలయ్య, ఎం.క్రిష్ణ, ఎచ్.వెంకట్ రెడ్డి, రమేశ్ గౌడ్, గ్రామ యువజన కాంగ్రెస్ అద్యక్షులు బాల్ రాజ్, నాయకులు ఏసు, మాణయ్య, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం

### రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీని అందిస్తాం
### పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి

**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందిస్తామని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు.రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీతో కూడిన గెలుపే లక్ష్యంగా చేవెళ్ల మండల కేంద్రంలో చంద్ర రెడ్డి నగర్




సాయి కృష్ణా నగర్ మందు మూల నగర్ కాలనీలలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చేవెళ్ల జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మహిళా కార్యదర్శి గోనె సరిత ప్రతాప్ రెడ్డి, సిపిఐ నాయకులు రామస్వామి, ఎంపీటీసీ గుండాల రాములు పాల్గొని చెయ్యి గుర్తుకే ఓటేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను న్యాయ పంచ్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులను ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రాంత ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తిలి రవీందర్ రెడ్డి, మాల్గరి మల్లారెడ్డి, ఎండి గైసుద్దిన్, యాదగిరి, బురన్ నరేష్, పాండు, నర్సింలు, మల్లేష్, తాళ్ళ సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కష్టాలు..

**-మురికి కాలువలో బిందెలు ఉంచి.. మంచినీటిని పట్టేందుకు గ్రామస్తుల తిప్పలు**

### -తరుచూ రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తుల ఆవేదన
### -గుక్కెడు మంచినీటి కోసం గ్రామస్తుల తిప్పలు పట్టించుకోని అధికారులు

**అందోల్, మే 07 (ప్రజాజ్యోతి):**
అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ప్రజలు మంచినీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మిషన్ భగీరథ పైపు లైను ద్వారా వచ్చే మంచి నీరు గ్రామస్తుల ఇల్లలోకి చేరాలంటే ప్రతి నిత్యం మురికి కాలువలో కడవలు ఉంచి నీటిని పట్టేందుకు సాహసం చేయాల్సిందే.. గత కొన్నేళ్లుగా గ్రామంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. గత బిఆర్ఎస్ పాలనలో తాగు నీటి సరఫరా కోసం అంతకు ముందు ఉన్న నీటి సరఫరా వ్యవస్థను వినియోగించకుండా గ్రామంలో మిషన్ భగీరథ లైను కొత్తగా వేసారు. అప్పటినుండి గ్రామంలో మంచి నీటి కోసం తిప్పలు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు గ్రామస్తులు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని తాగునీటిని బిందెల్లో నింపడానికి నిత్యం మురికి కూపంతో సావాసం మా పరిస్థితికి అద్దం పడుతుందని విచారం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీల్లు నాలుగైదు కడువలకు మించి రావని అవి కూడా మురికి కాలువ ఆధారంగానే లబిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితి కారణంగా తరుచూ రోగాల బారిన పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నామని అన్నారు. మాంకాలమ్మ గుడి వద్ద గల ఉన్న సింగిల్ ఫేజ్ మోటారు బోరు నీరు పూర్తిగా ఉప్పు నీరు కావడంతో వాడకం కోసం వినియోగిస్తున్నామని తాగు నీటి కోసం ఈ కష్టాలు మాకు తప్పడం లేదని ప్రభుత్వం మారినా గ్రామంలో పరిస్తితులు ఇంకా మారలేదని అధికారులు ఈ విషయమై చర్యలు తీసుకొని తమ సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**-గ్రామ శివారులో నిరుపయోగంగా ఉన్న బోరుబావి..**

గ్రామానికి చెందిన శివారు ప్రాంతం కొత్తకుంట శిఖం భూమిలో పక్క గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా బోరు వేసి వాకుకుంటున్న విషయాన్ని గ్రామస్తులు గతంలో ఎంఆర్వో దృష్టికి తీసుకు వెళ్లగా.. బోరును సీజ్ చేసి గత వేసవిలో గ్రామ నీటి అవసరాలకు వాడుకొనుటకు అనుమతి ఇచ్చారు. తాజా మాజీ సర్పంచ్ ఆద్వర్యంలో ఆ బోరునుండి గ్రామానికి పైపు లైన్ కలిపి నీటిని గ్రామ అవసరాలకు వాడుకున్నారు. అయితే కొంతకాలానికే బోరు చెడిపోవడంతో బోరుబావి నిరుపయోగంగా ఉన్నది.

**-అధికారులు చొరవ చూపితే సమస్య పరిష్కారం**

గ్రామంలో జనాభాకు సరిపడ మంచినీటి వసతి పూర్తి స్థాయిలో లేనందున గతంలో వలె అధికారులు చొరవ చూపి గ్రామ శివారులో నిరుపయోగంగా ఉన్న బోరు బావి ద్వారా గ్రామానికి నీటిని తరలించాలి. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న బోరుబావిలో నీటి లభ్యత పుష్కలంగా ఉన్నది. పైగా తాగడానికి పనికి వచ్చే నీరు. ఉప్పునీటి శాతం తక్కువగా ఉన్నది.

ఆ నీటిని గ్రామానికి తరలించడం ద్వారా గ్రామ ప్రజల నీటి అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చే అవకాశం ఉన్నది. నిరుపయోగంగా ఉన్న బోరుబావిలో కొత్త మోటారును బిగించి, అధికారులు గ్రామంలో నెలకొని ఉన్న నీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**-సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.. స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణ**


గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై కన్సాన్ పల్లి గ్రామ స్పెషల్ ఆఫీసరుగా అదనపు విధులు నిర్వర్తిస్తున్న మండల విద్యాధికారి బండి క్రిష్ణను వివరణ కోరగా వారు స్పందిస్తూ.. మంజీరా బ్యాక్ వాటర్ నుండి కాదిరాబాద్ మీదుగా గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. వేసవి కావడంతో నీటి సరఫరాకు వినియోగిస్తున్న మోటార్లు తరుచూ మొరాయిస్తున్నాయని ప్రతినిత్యం గ్రామానికి రావాల్సిన నీరు సరిపడినంత రాక గ్రామంలో ఈ పరిస్తితి నెలకొందని, గ్రామంలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని భవిష్యత్తలో నీటి సమస్యలు తలెత్తకుండా చూస్తాం అన్నారు.

## 6 గ్యారెంటీ హామీల అమలులో
# కాంగ్రెస్ విఫలం

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్
- కెసిఆర్ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం
- ఉద్యమకారుడు శేరి రాజు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి
- కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- బిఆర్ఎస్ నాయకులు మద్దెల చింటు




**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అమలు చేయడంలో విఫలమయిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా చేవెళ్ల మండలం ముడిమ్యాల కుమ్మెర పామేన గ్రామాలలో మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ముడిమ్యాల గ్రామంలో ఉద్యమకారుడు శేరి రాజు కుమ్మెర గ్రామంలో మాజీ సర్పంచ్ భాను ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలులో విఫలం అయిందని అన్నారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అయ్యేవరకు ప్రజల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ప్రచారానికి వస్తే ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని నిలదీయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వేల కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలతో మ-రోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తుందన్నారు. మరోసారి కాంగ్రెస్ కు ఓటేసి ప్రజలు మోసపోవదన్నారు.



బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అయింది అన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోగా అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. కెసిఆర్ రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు రైతులు చనిపోతే రైతు భరోసా ఆడపిల్లల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఏమైంది అని మహిళలకు 2500 రూపాయలు ఏమయ్యాయని అడిగారు. మహిళలకు మాత్రం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మాత్రమే అమలు చేశారని అన్నారు. కానీ బస్సులు సరిపోక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని బస్సుల సంఖ్యను పెంచాలన్నారు.చేవెళ్లలో రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలిచారని ఇప్పుడు కూడా మరోసారి కాసాని జ్ఞానేశ్వర్ గెలిచి హైట్రిక్ సాధిస్తారన్నారు. బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ 96 కులాలను ఏకం చేసి వారి అభ్యున్నతి కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. కాసాని ని గెలిపిస్తే ప్రాంత సమస్యలపై పార్లమెంట్లో ప్రశ్నిస్తారు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలంతా జ్ఞానేశ్వర్ కు అండగా నిలబడాలని కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల ఉప సర్పంచ్ షేక్ ఆరిఫ్ మియా, గోనె రాహుల్ రెడ్డి, నాందారి రవి, ఎండి ఖలీల్, ఉద్యమ నాయకుడు చందు, మాజీ సర్పంచులు కేసారం శ్రీనివాస్, అంజన్ గౌడ్, వెంకటయ్య, జంగారెడ్డి, నరహరి రెడ్డి, రామచంద్రయ్య, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, రాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి ఉరడి రాంప్రసాద్, ఎర్రోళ్ల మహేందర్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మహేష్, వెంకటేష్, చాకలి రవీందర్,సునుగంటి మహేందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, ముకరం రాజు, కుమార్, ఊరేళ్ల శ్రీనివాస్, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలు మారాల్సిన పనిలేదు - భవిష్యత్తు మనదే

**ఇన్ముల్ నర్వలో "రషీద్ భాయ్" ని సముదాయించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**"రషీద్ భాయ్" తో ఫోన్లో నవీన్ రెడ్డి మంతనాలు**

**పార్టీ మారోద్దంటూ కదిలిన బీఆర్ఎస్ యంత్రాంగం**

**ఇన్ముల్ నర్వకు చేరుకున్న కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, శివచారి తదితర నాయకులు**

**షాద్ నగర్ నియోజక వర్గంలో ఆసక్తిగా మారిన రాజకీయాలు**

**కొత్తూరు మే 07 (ప్రజా జ్యోతి)**
షాద్ నగర్ నియోజకవర్గంలో రాజకీయాలు చాలా ఆసక్తిగా మారుతున్నాయి. మరో కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో



బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొత్తూరు మండల గ్రామ కీలక నాయకుడు "రషీద్ భాయ్" తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ శ్రేణులు రషీద్ భాయ్ పార్టీ మార్పును నిలిపివేశారు. మంగళవారం రషీద్ భాయ్ ఇంటికి పలువురు మండల కీలక నాయకులు అక్కడికి చేరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీని విడాల్సిన అవసరం లేదని భవిష్యత్తు మనదేనని కొంత ఓపిక పట్టాలని వారు సూచించడంతో రషీద్ భాయ్ మనసు మార్చుకున్నారు.

### ఏం జరిగింది..?

షాద్ నగర్ అసెంబ్లీ గులాబీ పార్టీలో మైనార్టీ నేతగా మంచిపట్టున్న రషీద్ భాయ్ కు పేరుంది. అయితే మారుతున్న రాజకీయాల సమీకరణ కారణంగా కాంగ్రెస్ పార్టీలో పలువురు ప్రముఖ నాయకులు రషీద్ భాయ్ ను కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని ఆహ్వానం పంపించారు. దీనికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా సుముకఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రషీద్ భాయ్ వందలాది మంది అనుచరులతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రణాళికను రచించుకున్నారు. ఈ విషయం తెలియడంతో బీఆర్ఎస్ పార్టీలో ముసలం పుట్టింది. రషీద్ భాయ్ పార్టీ మార్పు ఆపే విధంగా ఒక్కో నాయకుడు ఇనుముల్ నర్వ గ్రామానికి చేరుకొని రషీద్ భాయిను సముదాయించారు. పార్టీ మారాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం తటస్థంగా పార్టీలోనే ఉండాలని కోరారు.

### రంగంలోకి దిగిన నాయకులు

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏకకాలంలో రంగంలోకి దిగారు. రషీద్ భాయ్ పార్టీ మారుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి.. రషీద్ భాయ్ తో ముందుగా ఫోన్లో మాట్లాడారు. పార్టీ మారోద్దని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటే ఉండాలని చెప్పారు. నవీన్ రెడ్డి వెంటనే మాజీ సర్పంచ్ అజయ్ మిట్టు నాయక్ మరో అనుచరుడు శివాచారి తదితరులను రషీద్ భాయ్ ఇంటికి పంపించారు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారోద్దని కలిసికట్టుగా కష్టమైన నష్టమైన పార్టీలో ఉండి పనులు చేసుకోవాలని చెప్పారు. ఇంతలోనే మరో సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్ షాద్ నగర్ పట్టణానికి చెందిన యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్ అడ్డు తదితరులు రషీద్ భాయ్ వద్దకు వచ్చి పార్టీ మారాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రషీద్ భాయితో చాలాసేపు మంతనాలు జరిపారు. పార్టీ మారడం వల్ల ప్రయోజనం లేదని చెప్పారు. మ-





రోవైపు కాంగ్రెస్ పార్టీలో ఓవర్ లోడ్ అయిందని ఎవరికి కనీసం మర్యాదలు కూడా లేవని పార్టీలో అనేక గ్రూపులుగా చీలాయని, ఎవరి పెద్దరికం వారికి ఉందని అలాంటి పార్టీలో వెళ్లి పరువు పోగొట్టుకునే కన్నా ఇదే పార్టీలో ఉండి గౌరవంగా బతకడం చాలా ముఖ్యమని హితవు చేశారు. దీంతో రషీద్ భాయ్ తన నిర్ణయం మార్చుకున్నారు.

### ఆహ్వానం అందింది నిజమే

కాంగ్రెస్ పార్టీ నుండి తనకు ఆహ్వానం అందిన మాట నిజమేనని రషీద్ భాయ్ మీడియాతో తెలిపారు. తన కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడానికి తన కార్యాలయంలో వారి అభిప్రాయాలను కూడా తెలుసుకుందామని అందరిని పిలిచినట్లు చెప్పారు. అయితే ఇంతలోనే పార్టీ శ్రేణులు పలువురు తనను కలుసుకోవడం జరిగిందని తెలిపారు. ముందుగా నాగర్ కుంట నవీన్ రెడ్డితో పాటు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, మహమ్మద్ ఏజాజ్ (అడ్డు) అజయ్ నాయక్, శివచారి తదితరులు తనతో సంప్రదింపులు జరిపారని తెలిపారు. తన అనుచరులు అభిమానులు కార్యకర్తలు కూడా పార్టీ మారోద్దని సూచించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరే నిర్ణయం వెనక్కి తీసుకున్నట్టు రషీద్ భాయ్ పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి లో భారీ వర్షం తారానగర్ లో ఇళ్లలోకి చేరిన నీరు

**శేరిలింగంపల్లి,మే 07(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తరాలు మారిన వారి తలరాత మారలేదు అన్న చందనంగా మారిందని ఇక్కడి ప్రజలు దుస్థితి. ఎన్నో ఏళ్ల నుండి ఎన్ని రాజకీయ నాయకులు వచ్చిన వారి పబ్బం గడపడానికే వాగ్దానాలు కానీ ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఇక్కడి ప్రజలు మండిపడుతున్నారు. ఈ చిన్న వర్షానికి రోడ్లు జలమయం ఇళ్లలోకి చేరిన నీరు మరీ వర్షాకాల పరిస్థితి ఏంటని ఇక్కడ ప్రజలు ఆలోచిస్తున్నారు. ఎలక్షన్స్ వస్తే మేము ఇది చేస్తాం అది చేస్తాం అని వాగ్దానాలు తప్ప ఇక్కడి తారా నగర్, వెంకట్ రెడ్డి కాలనీ ప్రజలకు మాత్రం ఎటువంటి మౌలిక సదుపాయాలు కూడా రాజకీయ నాయకులు చేయలేదని ఇక్కడి ప్రజలు మండిపడుతున్నారు. ఎర్రటి ఎండాకాలంలో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం ఇళ్లలోకి నీరు అంటే ఇక్కడి ప్రజల పరిస్థితి వర్షాకాలంలో ఎట్లా ఉంటుందని ఏ ఒక్క నాయకుడు కూడా ఆలోచన చేయలేదని ఇక్కడి ప్రజలు మండిపడుతున్నారు. మేము అది చేస్తాం ఇది చేస్తాం మాకు ఓటు వేయండి అని ఓట్లు వేయించుకొని మళ్లీ ఐదు సంవత్సరముల వరకు ఇక్కడ తిరిగి చూసిన పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. తారా నగర్ మల్లన్న టెంపుల్ సమీపంలో ఇక్కడ బోర్లు అన్ని



ఎండిపోయాయి కనీసం ఏ ఒక్క నాయకుడు వచ్చి మీకు మంచి నూరు వస్తుందా అని అడిగే దిక్కు కూడా లేకుండా పోయింది. కానీ వారికి మాత్రం ఇక్కడి ప్రజల ఓట్లు మాత్రం కావాలి ఇది ఎంతవరకు న్యాయం? ఏదో గెలుస్తారు వస్తారు మాకు ఏదో చేస్తారని ఆశతో ఎదురుచూసిన ప్రజలకు మాత్రం శూన్యం. లింగంపల్లి రైల్వే బ్రిడ్జి ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్య ఎన్నో కోట్లతో సమస్య పరిష్కరిస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. ఆ సమస్య మాత్రం ఇప్పటికీ తీరడం లేదని ఇక్కడి ప్రజలు అంటున్నారు. ఫోటోలకు ఫోజులిచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడమే తప్ప ఆ సమస్య తీరడం లేదని ఇక్కడి ప్రజలు అంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గాంధీ 10 సంవత్సరాల నుండి ఒక్క రోజు కూడా ఈ తారానగర్ వెంకట్ రెరెడ్డి కాలనీ బ్రిడ్జ్ దగ్గర వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోలేదని అసలు ఇక్కడ ఎమ్మెల్యేని మేము చూడలేదని ఇక్కడి ప్రజలు చెప్తున్నారు. ఏ చిన్న వర్షం వచ్చినా కాలనీ అంతా జలమయం అయి ఇళ్లలోకి నీరు చేరుతున్న పట్టించుకోలేదని ఇక్కడి ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సదస్సు

**శేరిలింగంపల్లి,మే 07(ప్రజాజ్యోతి):** సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్ కృష్ణయ్య భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సదస్సులో పాల్గొని పోరాటానికి మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బీసీ యువజన అధ్యక్షులు భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ బీసీ సదస్సులో ఆర్ కృష్ణయ్య జాతీయ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని పోరాటం చేసి బిసి కి జరుగుతున్న అన్యాయాలను అరికట్టి 85% ఉన్న మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ ఎన్నికలో పాల్గొనిచట్టసభల్లో ఏ అత్యధిక మెజార్టీ సాధించి అధికారం చేపట్టాలని బీసీ సంఘాలను బీసీ నాయకులను బిసి అభిమానులను కోరుతూ పోరాటానికి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలను కోరుతూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అన్నింటి కల్పించాలని బీసీ సదస్సు ఏకగ్రీవంగా కోరడం జరిగింది. బీసీ ఉద్యోగుల్లో ప్రమోషన్ పాలసీ చేసి 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని సదస్సు సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేసి 34% నుండి 56 శాతానికి పెంచాలని రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరడం జరిగింది. బీసీల రిజర్వేషన్ పెంచడానికి జన గణనతో పాటు కులాల్లో ఉన్న జనాభా లెక్కలు తేల్చాలని కోరడం జరిగింది క్రిమిలేర్ను తొలగించాలని బీసీ విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు కొనసాగించాలని కోరడం జరిగింది. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అధికారం కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో పోరాటం చేయక తప్పదని పిలుపునిచ్చారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలు దౌర్జన్యాలు అరికట్టటానికి ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీల పైన కూడా బీసీ ఆక్టిను పార్లమెంట్లో ఆమోదించాలి .ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది. హైకోర్టు సుప్రీంకోర్టులో కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలనిన్యాయవ్యవస్థలోనే కాకుండా అన్ని ఉన్నత పదవుల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది. సుప్రీంకోర్టు హైకోర్టులో కూడా బీసీలకు దామాషా పద్ధతి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. అత్యధిక హాస్టల్లో కల్పించి పేదలకు విద్యతో పాటు భోజనాలు కూడా ఏర్పాటు చేసే విధంగా చూడాలి. బీసీలకు 10 నుండి 80 లక్షలు వరకు లోన్ లిపించి అభివృద్ధి పరచాలి బ్యాంకులు లోనివ్వడం లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగింది. ఈ సదస్సులో గుజ్జె కృష్ణ, చాలా పెద్దలు మాట్లాడారు. బీసీఐ కి వేదిక అధ్యక్షులు ద రాంచందర్ యాదవ్ తన ప్రసంగంలో బీసీల పార్టీ పెట్టాలని ఆర్ కృష్ణన్న గారిని ముఖ్యమంత్రి చేయాలని పార్టీ పెడితేనే అది సాధ్యమని. అన్ని బిసి కులాల సంఘాలను అభిమానులను మరియు అందరినీ ఏకం చేసి పోరాటం చేయడమే ఏకైక మార్గమని తెలపడం జరిగింది.. అన్ని పార్టీల్లో కూడా అగ్రవర్ణాల అధిపతిమే చలామణిలో ఉన్నందున పార్టీల అధ్యక్షులు కూడా అగ్రవర్ణాల వారి అప్పుడు మనకు సాధ్యమే కాదు బీసీలకు అధికారం రావాలంటే మనం పోరాడాలి గెలువాలి. అడుక్కుంటే అధికారం రాని రాదు ఎవ్వరు కూడా మన చేతికి అధికారం ఇవ్వరు అని పోరాటమే ఏకైక మార్గమని దేవి రామచందర్ యాదవ్ ప్రజలకు బీసీలకు అందరికీ పిలుపునిచ్చారు 85% ఉన్న మన అధికారమే లక్ష్యంగ బీసీ సంఘాలు బీసీ నాయకులు బీసీ యొక్క కార్యకర్తలు పల్లె నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, శేరిలింగంపల్లి యాదవ సంఘం అందెల సత్యనారాయణ యాదవ్, ప్రతి జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మహిళా సోదరిమణులు విద్యార్థి నాయకులు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వికారాబాద్ జిల్లా యాదగిరి యాదవ్ బీసీ సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీని కలసిన సగరపు ప్రసాద్

**హైదరాబాద్, మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ను తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) సెక్రటరీ జనరల్ సగరపు ప్రసాద్ మంగళ వారం వారి కార్యాలయంలో మ ర్యా ద పూ ర్వ క ం గా కలిసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కౌడిపల్లి మండలం ముమ్మరంగా బిజెపి పార్టీ ప్రచారం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 7.** మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు రాకేష్ వెల్మకన్నె మాజీ సర్పంచ్ రాజేందర్ కోరారు మంగళవారం నాడు వెల్మ కన్న గ్రామంలో ఉపాదిహామీ లబ్ధిదారులని కలిసి వారికి బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పతకాలని వివరించడం జరిగింది అనంతరం వెల్మకన్న గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి, %వాదీజ% జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్ గారు, బిజెవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్, వెల్మకన్న బిజెపి బూత్ అధ్యక్షులు వనమాల రాజు, గాండ్ల మల్లేశం, బాల్ లింగం యాదవ్, చాకలి పంపు బిక్షపతి, సాయిలు, చాకలి బిక్షపతి, మల్లేశం, రమేష్, శేఖర్, కృష్ణ, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చిల్వర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. వీరికి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని దీనిని ఎవరు ఆపలేరు అన్నారు, రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రధాని మోడీ ఎప్పుడు పేద ప్రజలకు అన్యాయం చేయడని, ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసి వాటిని ఎస్సీ ఎస్టీ బీసీలకు మరింతగా అమలు చేస్తాడని బిజెపి తోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జైరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ ను భారీ మెజార్టీ తోగెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాల రాములు, సాయిలు గౌడ్, నరేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వసంత, సదానంద గౌడ్, జైపాల్, వీరేశం, లింగం, యాదగిరి, సత్యనారాయణ గౌడ్, జనార్ధన్, వెంకటేష్, షాదుల్లా, సంగమేశ్వర్, పరశు రాం తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల పరిధిలోని కాయిధం పల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% చేసిన పనులు, ప్రజలకు అందించిన పథకాలు చూసి ప్రజలు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కాయిదం పల్లి మాజీ సర్పంచ్ బేతయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపి గా బిబి పాటిల్ ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని నీలకంటిపల్లి, చేవెళ్లే గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని, మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచి దేశ భవిష్యత్తుకు సహకరించాలని ఓటర్లను కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని, మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచి దేశ భవిష్యత్తుకు సహకరించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, కాల రాములు, సాయిలు గౌడ్, నరేష్ గౌడ్, గోపాల్, తదితరులు ఉన్నారు.



### వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం

## బిఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



**కౌడిపల్లి ప్రజాజ్యోతి మే 7** మెదక్ పార్లమెంటరీ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం మంగళవారం రోజున మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో రైలాపూర్ వెల్మకన్నె కొట్టాల లింగంపల్లి దేవులపల్లి తదితర గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు గ్రామాలలోనే కాకుండా ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు అనంతరం రామా గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు వెంకట్రాంరెడ్డి గెలిచిన వెంటనే 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు వైస్ ఎంపీపీ బొడ్డ నవీన్ ఎంపీటీసీల ఫోరమ్అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులు దేవులపల్లి మాజీ సర్పంచ్ శివరాజ్ నాయకులు మనోహర్ రెడ్డి మహబూబ్ సత్తయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామంలో ఎంపీ ఎన్నికల సందర్భంగా శభాష్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నీలం మధు కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో చందన బోయిన వినోద్,అయ్యగారి ప్రశాంత్, పానగారి వెంకటేష్ ,అయ్యగారి యాదగిరి,అయ్యగారి నర్సింలు సత్తి నాగరాజు,గంట భాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖేడ్ అంబేడ్కర్ పూలే సేవా సమితి మండల అధ్యక్షుడిగా బి అఖిల్



**నారాయణ్ ఖేడ్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ పట్టణ పరిధిలో రాష్ట్ర మంగళవారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పందరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, డివిజన్ అధ్యక్షులు నర్సింలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నారాయణఖేడ్ మండల అధ్యక్షులు అఖిల్ ను నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, డివిజన్ అధ్యక్షులు నర్సింలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఖేడ్ మండల తో పాటు ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన అంబెద్కర్ పూలే సేవ సమితి మాట్లాడుతూ ఖేడ్ మండలం అధ్యక్షులు అఖిల్ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఖేడ్ మండల పరిధిలోని మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా, అంబెద్కర్ పూలే సేవా సమితి యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## రెండు రోజుల్లోనే బీజేపీని వీడి సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

– మాకు మాయ మాటలు చెప్పి బిజెపి కండువా కప్పారు

– సొంత గొట్టికి రావడం సంతోషంగా ఉంది



**సిర్గాపూర్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం రోజు టేక్మాల్ లో జహరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన విషయం తెలిసిందే. బీజేపీని వీడి రెండు రోజుల్లో అనగా మంగళవారం నాడు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ మాకు మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లి బిజెపి కండువ కప్పి మమ్మల్ని బదలము చేయడానికి ప్రయత్నమ్ చెశారు. మా మనస్ఫూర్తిగా బిజెపి కండువా కప్పుకోలేదని ఒత్తిడి వల్లే కప్పుకున్నామని తెలిపారు. రైతులకు మంచి చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి కోసం పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీని వదలబోమని బ్రతికినా చచ్చిన బి.ఆర్.యస్ పార్టీలోనే కొనసాగుతామని తెలిపారు. పార్టీలో తిరిగి చేరిన వారు బి. హన్మంత్ రెడ్డి, సిహెచ్.మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ శాంసన్, ఎం.భూమిరెడ్డి, జక్కుల రమేష్, కె.అహ్మద్ సాబ్, జంపాల.బాలయ్య,. అబ్బు సాబ్, బాబా సాబ్, బెగరి రాములు, వార్డ్ మెంబర్ మహేష్, యువ నాయకులు ముత్తు, వంశి, బాలు, సంగమేశ్వర్, ప్రసాద్ లు చేరారు. వారితో పాటు సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ పాటిల్, సంగ్యం సర్పంచ్ రవీందర్ పాటిల్, కడ్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ సభను విజయవంతం చేయాలి

– జిల్లా పార్లమెంట్ పరిశీలకులు ఎంపీ సురేష్



**మెదక్,నర్సాపూర్ ప్రజాజ్యోతి :** మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 9న నర్సాపూర్ పట్టణంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యే సభను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా పార్లమెంటు పరిశీలకుడు, కేరళ రాష్ట్ర చెంగునూరు ఎంపీ సురేష్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల – సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దేశంలోని రాయి బరేలి, వాయినాడు ఎంత ముఖ్యమో మెదక్ పార్లమెంటు సీటు సైతం అంతే ముఖ్యమని, ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచి ఇందిరా గాంధీ ప్రధానమంత్రి అయ్యారని ఆయన అన్నారు. బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంటు నుంచి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాడని పేర్కొన్నారు. 9న సాయంత్రం నాలుగు గంటలకు రాహుల్ గాంధీ సభ ప్రారంభమై ఐదున్నర గంటలకు తిరిగి వెళ్లిపోనున్నట్లు తెలిపారు. కావున మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి మూడు గంటల వరకు పెద్ద ఎత్తున ప్రజలు సభా స్థలికి చేరుకోవాలని కోరారు. రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షి బుధవారం నర్సాపూర్ కు వచ్చి రోహ్నల్ గాంధీ సభ ఏర్పాట్లను పర్యవేక్షించనట్లు తెలిపారు. సమావేశంలో నిజాంబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడం బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మణిదీప్, ఆంజనేయులు, హరీష్ వర్ధన్ తదితరులు ఉన్నారు.

## రఘు నందన్ రావు గెలిపించాలి

– అవినీతి బిఆర్ఎస్ అక్రమాల కాంగ్రెస్‌కు ఓటేయ్యొద్దు

– జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్





**మెదక్ ప్రజాజ్యోతి :** హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్నర్ మీటింగ్లో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలు భారత ప్రధాన మంత్రిని ఎన్నుకోనే ఎన్నికలు కావున నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా చేయడానికి మన మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు కు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలు అవనీతి మరియు కాంగ్రెస్ పార్టీ చేసిన అక్రమాలు స్కాములు మరి దేశ అభివృద్ధి జరగాలంటే మన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే మన నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి సారథ్యంలో రఘునందన్ రావు యొక్క కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఘనాపూర్ సీనియర్ నాయకులు శ్రీపాద వల్లభ మండల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులు ఆగం

**శివ్వంపేట ప్రజాజ్యోతి:** అకాల వర్షంతో రైతులు ఆగం,శివంపేట మండలంలో ని పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రావడంతో అప్రమత్తమైన రైతులు కల్లాలలో ఎండబోసిన వడ్ల ను కుప్పలుగా ఊడ్చి వాన కవర్లు కప్పి భద్రపరిచారు,



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలం లో పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు,మండలం లోని శబాష్ పల్లి,దంతానపల్లి, లచ్చిరెడ్డి గూడెం, అల్లీపూర్, కొత్తపేట, రత్నాపూర్, చిన్నగోటిముక్ల, తిమ్మాపూర్, దేవమ్మగూడెం, చెన్నాపూర్, మొదలగు గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కలెక్టర్ గా ఎన్నో సేవలు అందించాలని,ప్రజా సమస్యల పై అవగాహన ఉన్న మంచి నాయకుడు అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలో తో ప్రజలను మోసం చేసింది అన్నారు,కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి నాయకుడు ఓటర్లకు వివరించారు, ఈ కార్యక్రమాల్లో భారీ ఎత్తున టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

– గ్రామ కమిటీ అధ్యక్షులు సారా శేఖర్ గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** మెదక్ పార్లమెంటరీ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం మంగళవారం రోజున శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సారా శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, గ్రామాలలోనే కాకుండా పనిచేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు,వెంకట్రాంరెడ్డి గెలిచిన వెంటనే 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు భరత్ రెడ్డి,పండరి గౌడ్,మధు,సురేష్,సారా శేఖర్ గౌడ్,సార మల్లా గౌడ్,శ్రీను గౌడ్, నాగయ్య,లస్మయ్య,ఆంజనేలు,కుమ్మరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

– పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలం కొంతాలపల్లి గ్రామానికి చెందిన కాలకంటి లక్ష్మి మంగళవారం ఉపాధి హామీ పనికి వెళ్లి అక్కడే మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామ-స్తుల ద్వారా తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి ఆ బాధిత కుటుంబానికి 5000 రూపాయలు నగదు అందజేశారు, ఈ కార్యక్రమంలో వెంకటేష్, సాయిరాం, నరసింహులు. వెంకటేష్, పరమేష్, దాసు. శంకరయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులో సాక్షులను

# భయపెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

### - ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన మిట్టమీద బాలరాజు




**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులో ప్రధాన ఐ విట్నెస్ అయిన సాక్షులను భయపెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మిట్ట మీది బాల్ రాజ్ మంగళ వారం ఎస్సి కమిషన్ కు పిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కేసు నెంబర్ ఎస్సి.ఎస్.పి. ఎల్ 42/2018, ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ 316/2017 డేటెడ్ 14/8/2017 రూరల్ పోలీస్ స్టేషన్ మహబూబ్ నగర్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎ-2 గా ఉన్న ఉన్న మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రవి కిషన్ రెడ్డి ఐ విట్నెస్ గా ఉన్న సాక్షి కృతం అశోక్ కుమార్ ను అతను పనిచేస్తున్న హెూటల్ కి కొంతమందిని వెంట తీసుకుని వెళ్లి సాక్ష్యం చెప్పొద్దు అంటూ భయభ్రాంతులకు గురిచేసినట్లు స్థానిక డిఎస్పి కి సైతం ఫిర్యాదు చేసినట్లు బాలరాజు తెలిపారు. డీఎస్పీ ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మంగళ వారం ఎస్సి కమిషన్ కు పిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కి తగిన చర్యలు చేపట్టి కమిషన్ కు నివేదికలు పంపాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో

# ఉద్యోగులకు ఇబ్బందులు లెకుండా చుడాలి: కలెక్టర్ రవి నాయక్




**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునెందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ సూచించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.అర్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసిన సిస్టం లేదా ల్యాప్ టాప్ ఆధారంగా ఎపిక్ ను పరిశీలించి ఓటు వేసే గది ఇతర వివరాలను ఓటు వేయడానికి వచ్చిన ఉద్యోగికి స్పష్టంగా తెలియజేపాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు.

# వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం మిథున్ రెడ్డి ప్రచారం



**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా కేంద్రంలోని 11వ వార్డు బూతు నెంబర్ 139, 141 పాతపాలమూరు లో పార్లమెంటు అభ్యర్థి వంశీచంధ్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు రవి, పటేల్ వెంకటేష్, మూసంగి వెంకటేష్, ప్రవీణ్ యాదవ్, రంజిత్ కుమార్ మరియు 11వ వార్డు బూత్ ఇంఛార్జి ఏర్పుల నాగరాజుతో కలసి వార్డు సభ్యులు సంగీత, శంకర్, శ్రావణి, శంకరయ్య, నాగయ్య, మనోహర్, మహేష్, లక్ష్మీనారాయణ, శేఖర్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టి

# ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి నే గెలిపించాలి: లక్ష్మారెడ్డి

**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రజల కోసం పోరాడుతున్న బీ ఆర్ ఎస్ పార్టి ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి నే గెలిపించాలని మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ పార్టి జిల్లా అధ్యక్షుడు డా. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ లోని 6, 21, 22వ వార్డుల్లో బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా మంగళ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకి తిరిగి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించి వంశీచంద్ రెడ్డి



**మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఇటీవల పలు ఆరోగ్య సమస్యలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను మంగళవారం ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించారు. ముసాపేట్ మండల పరిధిలోని వేముల గ్రామానికి అర్క సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అనారోగ్యంతో ఇటీవల తండ్రిని కోల్పోయిన అడ్డాకుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ రెడ్డి కుటుంబాన్ని ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా అర్క సాయిలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అందుకుంటామని అయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి, మాజీ సర్పంచులు బాల్ నర్సింహ్మా, భీమన్న యాదవ్, నాయకులు శ్రీశైలం, విజయ్ మోహన్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేష్ రెడ్డి, షఫి, రాములు, మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండలం ముమ్మరంగా బిజెపి పార్టీ ప్రచారం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 7.** మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు రాకేష్ వెల్మకన్నె మాజీ సర్పంచ్ రాజేందర్ కోరారు మంగళవారం నాడు వెల్మ కన్న గ్రామంలో ఉపాదిహామీ లబ్ధిదారులని కలిసి వారికి బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పతకాలని వివరించడం జరిగింది అనంతరం వెల్మకన్న గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి, %ాదీజ% జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్ గారు, బిజెవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్, వెల్మకన్న బిజెపి బూత్ అధ్యక్షులు వనమాల రాజు, గాండ్ల మల్లేశం, బాల్ లింగం యాదవ్, చాకలి పంపు బిక్షపతి, సాయిలు, చాకలి బిక్షపతి, మల్లేశం, రమేష్, శేఖర్, కృష్ణ, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చిల్వర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. వీరికి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని దీనిని ఎవరు ఆపలేరు అన్నారు, రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రధాని మోడీ ఎప్పుడు పేద ప్రజలకు అన్యాయం చేయడని, ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసి వాటిని ఎస్సీ ఎస్టీ బీసీలకు మరింతగా అమలు చేస్తాడని బిజెపి తోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జైరాబాద్ ఎంపీగా బేబీ పాటిల్ ను భారీ మెజార్టీ తోగెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాల రాములు, సాయిలు గౌడ్, నరేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వసంత, సదానంద గౌడ్, జైపాల్, వీరేశం, లింగం, యాదగిరి, సత్యనారాయణ గౌడ్, జనార్ధన్, వెంకటేష్, షాదుల్లా, సంగమేశ్వర్, పరశు రాం తదితరులున్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల పరిధిలోని కాయుధం పల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% చేసిన పనులు, ప్రజలకు అందించిన పథకాలు చూసి ప్రజలు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కాయిదం పల్లి మాజీ సర్పంచ్ బేతయ్య, టిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# గుండెపోటుతో హమాలి కార్మికుడు మృతి



**రాయపోల్ మీ 6 (ప్రజా జ్యోతి):** గుండెపోటుకు గురై పేద కుటుంబానికి చెందిన హమాలి కార్మికుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.రాయపోల్ మండల కేంద్రానికి చెందిన పంబాలహజిలేందర్ (48) గత 15 సంవత్సరాలుగా గ్రామంలో హమాలీ కార్మికుడిగా పని చేసుకుంటూ తనకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం గుండె పోటు రావడంతో హుటాహుటిన చికిత్స నిమిషం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ జలేందర్ మృతి చెందాడు. జలంధర్ కు భార్య శోభ, కుమారులు భూపాల్, మధు, కూతురు రేణుక ఉన్నారు. కాగా వీరిలో కుమారుడు భూపాల్, కూతురు రేణుక ఇద్దరి వివాహం చేశారు. ఇదిలా ఉండగా తోటి హమాలి కార్మికుడు గుండెపోటుతో మృతి చెందాడని తోటి హమాలి కార్మికులు అంతక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

# పిడుగు పాటుకు వ్యక్తి మృతి

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరు పల్లి :** పిడుగుపాటుతో వ్యక్తి చనిపోయిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేశం (36) అనే వ్యక్తి రోజూ లాగే మంగళ వారం ఉదయం పాలు పిండటానికి వ్యవసాయం పొలం వద్దకు వెళ్ళాడు. అదే సమయంలో ఉరుములు మెరుపులతో వర్షం మొదలవడంతో దగ్గరలో ఉన్న వేప చెట్టు కిందకు వెళ్లగా ప్రమాదవశాత్తు పిడుగు పడి అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కుకునూరు పల్లి :** లకుడారం గ్రామంలోని బాల్ నర్సయ్య (65) అనే వ్యక్తి మంగళ వారం హఠాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకొని నిరుపేద కుటుంబానికి చెందిన బాల నర్సయ్య కుటుంబానికి డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి 5 వేల రూపాయలను లకుడారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి ఇద్దరి కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలి అండలమ్మ, నాగపురి మురళి, పత్తిరి రాము, పత్తిరి స్వామి, మంచి చిన్న స్వామి, వడ్ల కరుణాకర్ చారి, కుమ్మరి బాలేష్ , కుమ్మరి చంద్రం, దేవీ భూపాల్, లంబ మైసయ్య, గూడెం దయాకర్, కంకణాల నర్సింలు, కంకణాల మల్లేశం, చిరమైన మల్లయ్య, వంకని బాలయ్య, మంజె పెద్ద స్వామి, చీకోటి పునేందర్, అక్బర్, రాచకొండ మహిపాల్, బచ్చలి బాబు, చిరవైన క్రాంతి కుమార్, ఎర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధుకు మద్దతుగా ప్రచారం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొండపాక మండలం ఆరేపల్లి, విశ్వనాథ్ పల్లి - రవీంద్ర నగర్ గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకే కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లింగరావు, పిఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, కోయడ వెంకటేష్, మంద కొమురయ్య, సిద్ధులు,కనకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేట్ మెరుగు ప్రభాస్, వాసరి కనకయ్య, ఎన్ఎస్ యు ఐ మండల్ అధ్యక్షుడు త్రినేష్, అమ్ముల కిషన్, వాసరి కనకయ్య, ధర్మరాజు, శ్రీను, తిరుపతి, నవీన్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా పివిఆర్ ట్రస్ట్



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరు పల్లి :** కుకునూరు పల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రిప్పల స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఉపాధి హామి కూలీలను కోరారు. అనంతరం వారికి మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిప్పల స్వామి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో వెంకట్ రామ్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. త్వరలో 100 కోట్లతో ఏర్పాటు చేసే ట్రస్ట్ ప్రజలందరికీ అండగా నిలుస్తుందని, కేవలం ఒక్క రూపాయి తోనే ఫంక్షన్ హాల్ అందుబాటులోకి వస్తుందని ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరగాలని వెంకటరామిరెడ్డి కోరుకుంటున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకటరెడ్డి, గొడుగు కిషన్, సాయికుమార్ , గుండు శ్రీను, నర్సింలు, రిప్పల నరేష్ , స్వామి, చందు, శ్రీనివాసు, అరవింద్, కన్నయ, గుండు కరుణాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన నాయకులు



**రాయపోల్ మే 07. ప్రజా జ్యోతి** మెదక్ ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు తొర్రి మల్లేష్, మాజీ సర్పంచ్ శ్యామల కుమార్, ఉప సర్పంచ్ స్వామి, సోషల్ మీడియా తాటికొండ నవీన్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని, మాజీ కలెక్టర్ గా ఈ ప్రాంతం మొత్తం తెలిసిన వ్యక్తి, అని 100 కోట్ల స్వంత నిధులతో సమాజ సేవ చేయడానికి మన ముందుకు వస్తున్న వెంకట్రామిరెడ్డికి అండగా ఉండి కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గత బిఆర్ఎస్ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, జాల రాజు, చంద్రం, బులచు స్వామి, లచ్చయ్య తదితరు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలి

– మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

**నంగునూరు ప్రజాజ్యోతి :** మైసంపల్లి గ్రామంలో మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తు పైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కాలేశ్వరం ద్వారా సాగునీరు, తాగునీరు 24 గంటల కరెంటు రైతుబంధు, రైతు బీమా పథకాలతో రైతును రాజు చేసిన టిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ కి, ఓటు వేయాలని, వృద్ధులకు, వితంతువులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు దేశంలోనే మొట్టమొదటిసారిగా పెన్షన్ ఇచ్చిన గణిత టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు విద్యార్థి విభాగం నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### 'రాగిడి'ని గెలిపించి మల్కాజిగిరిలో

## 'బీఆర్ఎస్' సత్తా చాటుదాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మే7, (ప్రజాజ్యోతి ): ఈ నెల 13 వ తేదీన జరగనున్న ఎన్నికల్లో 'బీఆర్ఎస్' ను భారీ మెజారిటీతో గెలిపించి మరో మారు మల్కాజిగిరిలో సత్తా చాటాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్య కర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల పోలింగ్ బూత్ లెవెల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ కలిసి కట్టుగా ఉండి కష్ట పడి పనిచేసి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ బిఆర్ఎస్ పార్టీ మల్కా జిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాల ని కోరారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బిఆర్ఎస్ కు ఓటు వేసే విధంగా కృషి చేసినట్లయితే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు సులభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంబిసి మాజీ చైర్మన్, మల్కాజిగిరి నియోజక వర్గం ఎన్నికల ఇన్ ఛార్జీ నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేం దర్ రెడ్డి, నాయకులు రావుల అంజయ్య, కరం చంద్, జీకే. హనుమంత రావు, మధుసూదన్ రెడ్డి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.


## 'సునీతమ్మ' గెలుపు కోసం కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



మల్కాజిగిరి, మే 7, (ప్రజాజ్యోతి): చేతి గుర్తు కు ఓటు వేసి,మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వ ర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని పట్నం సునీత మహేం దర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె కూతురు పట్నం మనీషారెడ్డి మంగ ళవారం గౌతంనగర్ డివి జన్ లో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత బి. మోహ న్ రాజు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని గౌతం నగర్, ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్, ఏకలవ్య నగర్, దయానంద్ నగర్ లలో నిర్వహించిన ఇంటింటి పాదయాత్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా స్థానిక ప్రజలను కలిసి, కరపత్రాలను పంపి ణీ చేస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓట్లు అభ్య ర్థించారు. అంతకుముందు ఆమె ఏకలవ్యనగర్ అభ యాంజనేయ స్వామి ఆల యంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులు తీసు కున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రాజు, బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, బోనగిరి పాండు, ముత్యాలు, పోచయ్య, మణి,దాస్, ఇస్తారి, సురే ష్, దశరథ్, నర్సింగ్, శివా నీ, సచిత్ తదితరులు పాల్గొన్నారు

## వినూత్న ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్

- గ్రామ గ్రామాన మైకులతో ప్రచార హోరు
- వినూత్న ప్రచారాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



యాలాల్ మే 7 ప్రజా జ్యోతి యాలాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గ్రామ గ్రామాన మైక్ ల ద్వారా చేసే వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే వారన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. రైతుల ఉసురు తీసుస్తున్న కాంగ్రెస్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చేవెళ్ల పార్లమెంట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. బిజెపి రామ మందిరాన్ని తామే నిర్మించామంటూ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు. దేశ ప్రజలందరూ తమకు తోచిన సహాయం చేస్తే రామ మందిరం ఏర్పడిందన్నారు. ఆ ఘనతను బిజెపి తామే చేశామంటూ అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో... పిఏసిఎస్ వైస్ చైర్మన్ వడ్డె రాములు, పార్టీ సీరియల్ నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి, రఘు, లాలూ ముదిరాజ్, చిట్టి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### 'ఈటల రాజేందర్'ను

## భారీ మెజారిటీతో గెలిపించాలి - శ్రీనివాస్ ముదిరాజ్



మల్కాజిగిరి, మే 7, (ప్రజా జ్యోతి): మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని బీజేపీ మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా మంగళ వారం ఆయన గౌతం నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్ లో ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రా లను, ఓటర్ స్లిప్ లను పంపిణీ చేశారు. కమలం పువ్వు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించా లని కోరుతూ స్థానిక ప్రజ లను ఓట్లు అభ్యర్థించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశభద్రత, అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమ న్నారు. నరేంద్రమోదీ నాయకత్వంపై దేశ ప్రజలు పరిపూర్ణ విశ్వా సంతో ఉన్నారని తెలి పారు. పార్లమెంట్ ఎన్ని కల్లో ప్రజలు మోడీకి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. మల్కాజి గిరి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ ను అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గణేష్,బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో 'ఓటు హక్కు' వినియోగం పై అవగాహన



మౌలాలి, మే 7, (ప్రజా జ్యోతి): ఈ నెల 13 వ తేదీన జరగబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో మల్కా జిగిరి నియోజక వర్గం ప్రజలు తప్పకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవా లని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ కోరారు. ఈ మేరకు మంగ ళవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 262, 262/ ఏ, 264, 265, 269 లలో వయో వృద్ధులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. మోడల్ ఈవీఎం మిషన్ సహా యంతో ఓటు ఎలా వేయాలి..? బటన్ ఎంత సేపు, ఎలా ప్రెస్ చేయాలి అనే అంశంపై అవగాహ న కల్పించారు. ఇందులో భాగంగానే బీజేపీ కరప త్రాలను పంపిణీ చేశారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి,మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సీరియల్ నెంబర్ 2 పై మీ అమూల్యమైన ఓటు వేసి, ఆయనను ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు, సురే ష్, మహేష్ యాదవ్, రాజు, మధు, మేకల దీప్తి, హేమలత, ప్రవళిక, అర్చ న, శేఖర్, గణేష్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి

- మరోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం
- పార్టీ కార్యకర్తలు బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాం
- ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం



యాలాల్ మే 7 ప్రజా జ్యోతి బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ మరోసారి అందించబోతుందని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంఘం కుర్దు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మమేకమై పార్టీ ప్రచారాన్ని నిర్వహించి కేంద్రం అందించే పథకాలను వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి తన హవాను కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ఉండాలని ప్రతి ఒక్క భారతీ-యుడు కోరుకుంటున్నారన్నారు. 550 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రామ మందిరాన్ని నిర్మించి భారతీయులకు కానుకగా ఇచ్చిన గౌరవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కేంద్రం అందించే సంక్షేమ పథకాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందకుండా చేశాయన్నారు. నేటి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు దూరం చేస్తున్నాయన్నారు. అలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి మరోసారి బిజెపి సత్తా రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వికసించే కమలాన్ని ఎవరు కూడా ఆపలేరన్నారు. చేవెళ్ల గడ్డ బిజెపి అడ్డ అని ప్రతి ఒక్కరూ అంటుండడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బూత్ కమిటీ అధ్యక్షులు నరేందర్ సీనియర్ నాయకులు నల్ల మసప్ప నల్ల ఆశప్ప కార్యకర్తలు మహేందర్ రమేష్ మోహన్ నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం

-మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**తాండూర్ మే 7(ప్రజా జ్యోతి:-** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసిని జ్ఞానేశ్వరి గెలుపు ఖాయమని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దీమ వ్యక్తం చేశారు. మంగళవారం రోజు మండలంలోని నారాయణ పూర్, వీర్శేటిపల్లి గోనూర్,అంతారం,బిజ్వార్, ఖంజాపూర్,చెంగోల్, పర్వాతాపూర్, చింతామణి పట్నం తదితర గ్రామాలలో బీఆర్ ఎస్ పార్టీ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపు హామీలతో ఒకసారి మోసపోయామని మరలా మోసపోతే మనకు మనమే మోసపోయినట్లు భావించాలని సూచించారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడంతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రతి పేదవాడికి అందాయన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తే ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు ఏమయ్యాయి అని నిలదీయాలని ప్రజలను కోరారు. ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఆదుకునే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ఒక్కడే అని చెప్పారు. బిజెపి మాయమాటలను ప్రజలు ఎవరు నమ్మరు అని కోరారు. తాండూరుకు రమ్మని ఎన్నిసార్లు పిలిచినా రాని రంజిత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ తో జతకట్టి కాంగ్రెస్ కండువాతో వస్తున్నాడని అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మకూడదని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి వృథా చేసుకోవద్దని కారు గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి గౌడి వెంకటేషం, జెడ్పిటిసి గౌడి మంజుల,నరేష్, నాయకులు యంగ్ లీడర్ యాదప్ప, మాజీ సర్పంచ్లు చంద్రప్ప, రాములు, నాగప్ప, రామ్ రెడ్డి, కొటం వెంకట్రాం రెడ్డి, కేశవ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజలందరి గుండెల్లో మోడీ

- కొండా సంగీతారెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,మే 07(ప్రజా జ్యోతి):** దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిలిచిపోయారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీత రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో తన భర్త గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీని మూడవ సారి ప్రధాన మంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఇలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆమె తెలిపారు. మే 13వ తేదీన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చి పోలింగ్లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సంగీతారెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇంటింటి ప్రచారంలో వికారాబాద్ జిల్లాకు చెందిన భారతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్

# శంకరన్న ఆధ్వర్యంలో కాంగ్రెసులో చేరడం జరిగింది



**మే 7 (ప్రజాజ్యోతి ) మోమిన్ పేట్** మండలానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాంబాబు రాజు మోమిన్ పేట్ మండల బీఎస్పీ ఇన్చార్జి బిఎస్.పి ఉపాధ్యక్షు డు.బిర్లపాటి రామకృష్ణ బీఎస్పీ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ పండేలాశేఖర్ బీఎస్పీ మండల జనరల్ సెక్రెటరీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి నీ గెలిపించాలని వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల సీనియర్ నాయకు లు నర్వంతం రెడ్డి మరియు మండల నాయకులు మహేందర్ రెడ్డి కోస్గి సురేందర్ మరియు మోమిన్ పెట్ మండల అధ్యక్షు డు శంకర్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

# అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ మే 7 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన బోయిని గాయత్రి మంగళవారం మధ్యాహ్నం మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాప కురాలు రాజేశ్వరమ్మ వారి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి,నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, లాలెందర్, మల్లేష్,రాములు, అశోక్, శంకర్, అరవింద్, శ్రీనివాస్, యాదయ్య, శశికాంత్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్ల లాలప్ప కుటుంబాన్ని

# పరామర్శించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మే 07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామనిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల లాలప్ప మరణించిన విషయని జి మాధవరెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కి తెలపడం జరిగింది, వారి వెంటనే మరణించిన కుటుంబ సభ్యుల ఇంటికి చేరుకొని వారి కుమారుని వడ్ల నాగప్ప కుటుంబ సభ్యులులను పరమాసించి వారికి నేనున్నానని మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, జి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి చందు మహారాజ్ వర్ధంతి

**బషీరాబాద్ ఏప్రిల్07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు, మాజీ మంత్రి కీర్తి శే చందు మహరాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది సందర్భాగా బషీరాబాద్ మండల కేందంలో చందు మహరాజ్ గారి సమాధి కి పులా మాల వేసి నివాళులర్పించిన చందు మహరాజ్ అల్లుడు యెస్ వెంకటేష్ మహరాజ్, తనయులు యం నరేష్ మహరాజ్, రాకేష్ మహరాజ్,రోహిత్ మహరాజ్, మహరాజ్ కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు, మునీర్ మస్తాన్ పవన్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,



# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కర్ను

- భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- తాడువాయి గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్ర



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మే 7 (ప్రజా జ్యోతి):-** జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రంలోని గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్రం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సురేష్ షట్కరును భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్రమ్, మాజీ సర్పంచ్ బందారి సంజీ వులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామి కూలీ పెంపు

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కే విష్ణువర్ధన్ రెడ్డి
- చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఉపాధి హామీ కూలీల వద్ద వద్ద విస్తృత ప్రచారం



ఇబ్రహీంపట్నం, మే 07 (ప్రజాజ్యోతి): ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల సురేష్ నేతృత్వంలో చీదేడ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటి ఆ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతోపాటు ఉపాధి హామీ కూలీలు చేసే పనులను పరిశీలించి ఉపాధి హామీ పనుల అమలులో కూలీల ఇబ్బందులు తెలుసుకున్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం లో కాంగ్రెస్ గెలిస్తే ఉపాధి హామి కూలీలకు రోజు వారీ కూలి రూ. 400లు చెల్లిస్తుందని తెలిపారు. ఉపాధి హామి కూలీలందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంచాల్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రామకృష్ణ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు ,కార్యదర్శులు పందుగుల గణేష్ ,డీజే అనిల్, గోదాసు మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బిజెపి, టిఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి,మే07(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీ బీరప్ప టెంపుల్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్, రమేష్ రెడ్డి, జరిపాటి జైపాల్,రఘుపతి రెడ్డి, అందెల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో బిజెపి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన విధివిధానాలు పథకాలు గ్యారెంటీలు వాటిని అమలుపరచిన విధానాలు ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అంకితభావం నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరామని చిత్తశుద్ధితో క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి అన్ని వేళలా సహకరిస్తామని అధిష్టానానికి విధేయులుగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు జాంగిర్, కిరణ్ కుమార్ యాదవ్,జెరిపాటి రాజు,వారేటి వెంకట్ రావు, వెంకట్ రెడ్డి,కార్తీక్ గౌడ్,భాస్కర్,పి సత్యనారాయణ యాదవ్, శ్రీను, భరత్, రాజేష్ సమక్షంలో భాస్కర్ కురుమ,పెద్ద కృష్ణమూర్తి కురుమ, బంకారి రాములు కురుమ,పి రాములు కురుమ,కిష్టయ్య కురుమ,బాలమ్మ కురుమ, బండారి లక్ష్మి కురుమ,బి యాదమ్మ కురుమ, బాలవ్వ కురుమ,లక్ష్మి కురుమ,వెంకటమ్మ కురుమ,కే లక్ష్మి కురుమ,స్వాతి కురుమ, యాదమ్మ కురుమ,బైరా లక్ష్మి ఎర్ర, మంగమ్మ కురుమ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రైతుల పార్టీ కాంగ్రెస్

- ఎంపీపీ శివశంకర్ గౌడ్
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



కొత్తూరు మే 08 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు బంధు విడదల చేసిన సందర్భంగా చేగూర్ గ్రామ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు జంగ నరసింహులు, కొత్తూరు నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ,మండల ఉపాధ్యక్షులు ధనుర్ సతీష్ , పబ్బే శ్రీశైలం, తాజా మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ , ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ సాలయ్య , మంకాల శ్రీశైలం , బుగ్గ నరసింహ, పసుల బుచ్చయ్య , మీసేవ నర్సింహా , అవును శివశంకర్ , గుండాల వేణుగోపాల్ , వార్డు సభ్యులు , పబ్బే రవితేజ , కావాలి మధు యాదవ్ , మాజీ వాటి సభ్యులు కావాలి భీమయ్య, మంచపల్లి యాదగిరి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## డీకే అరుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి
- కొత్తూరు తండాలో బిజెపి నాయకుల విస్తృత ప్రచారం



కొత్తూరు మే 07 (ప్రజా జ్యోతి) మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్ చారి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలో బిజెపి నాయకులు మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజు చారి మాట్లాడుతూ.. అవినీతి కాంగ్రెస్ ను గెలిపించడం వల్ల దేశానికి ఏ ఉపయోగం లేదని అన్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. డీకే అరుణ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.ఈ ప్రచారంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ తుప్పర గణేష్,శేఖర్ గౌడ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు నాగని సురేందర్,బూత్ అధ్యక్షులు శివ,నరేష్,శ్రీశైలం, సుధాకర్,రాబిన్ సింగ్,కళ్యాణ్, నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆశాపురి గోల్డ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం




హైదరాబాద్, మే 07 (ప్రజా జ్యోతి) : బంగారు ఆభరణాల ప్రముఖ తయారీదారులు, హోల్సేల్ వ్యాపారుల్లో ఒకటైన ఆశాపురి గోల్డ్ జ్యువెల్లరీ లిమిటెడ్(బీఎస్ఈ-ఏజీఓఎల్) తన రూ.48.75 కోట్ల రైట్స్ ఇష్యూను ఈనెల 8న ప్రారంభించనున్నట్లు ఆశాపురి గోల్డ్ ఆభరణ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ సోని మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ విస్తరణ ప్రణాళికలకు, కొత్త భౌగోళిక ప్రాంతాలకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి వినియోగిస్తామని అన్నారు. ఇది కంపెనీ విస్తరణ ప్రణాళికలు, వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చడంలో సహాయ పడుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

నందిగామ, మే 07(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రోమియో రమేష్ తో పాటు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సురేష్ షెట్కార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

- అందోల్ మండల కాంగ్రెస్ నాయకులు

అందోల్, మే 07 (ప్రజాజ్యోతి): అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తాద్మనూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ గ్యారంటీలను వివరిస్తూ.. నమూనా ఈవిఎం పై చేతి గుర్తుకు ఓటు వేయు విధానాన్ని ప్రదర్శిస్తూ.. సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో ఎంపిగా గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మన ప్రాంతం నుండి మన పార్టీకి చెందిన వ్యక్తి సురేష్ షెట్కార్ ను పార్లమెంటుకు పంపడం ద్వారా మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రచారంలో అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### అవసరాలు గుర్తించి.. పథకాలు సృష్టించి

# సంక్షేమానికి పెద్ద పీట వేసిన కేసీఆర్

– కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

– కుమ్మరిగూడ గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం



**కొత్తూరు మే 08 (ప్రజా జ్యోతి)** ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలే కాకుండా సమయానుసారంగా ప్రజల అవసరాలను గుర్తించిన కెసిఆర్ ప్రత్యేక పథకాలను సృష్టించారని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ భారాస ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,అనిత శ్రీనివాస్ గౌడ్,మాధవి గోపాల్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరిగూడెం బిక్షపతి, శ్రీశైలం, యాదయ్య, విష్ణుమూర్తి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు

– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ నాయక్

– మల్లాపూర్, మల్లాపూర్ తాండలో జోరుగా ఇంటింటా ప్రచారం



**కొత్తూరు మే 07 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ నాయక్ అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్,మల్లాపూర్ తాండలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు.కారు గుర్తుకే ఓటేసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ ప్రజలు విసిగిపోయారు అన్నారు.6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి ఖాయమన్నారు. గ్రామాలలో టిఆర్ఎస్ ప్రచార నిర్వహిస్తుంటే ప్రజలు ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులైనా ఎటువంటి లబ్ధి పొందలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడే పాలన అద్భుతంగా ఉందని ప్రజలు మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్ రావు,మైపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మోహన్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ్లా నాయక్,వెంకటేష్ నాయక్,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బిజెపి అభ్యర్థికే పట్టం కట్టబెట్టడం ఖాయం

– రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి మర్పల్లి అంజయ్య

– మండల కేంద్రంలో బిజెపి ఎంఆర్పిఎస్ ముఖ్య నాయకుల సమావేశం



**యాచారం, మే 07 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు మద్దతుగా మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో బిజెపి, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ ఇతరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా పనిచేసి ఎన్నో నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి విశేషంగా ఎంతో కృషి చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేద ప్రజలందరికీ ఉపాధి కల్పిస్తుందని అన్నారు. నిరుపేదలకు ఉచిత రేషన్ బియ్యంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికే ప్రజలు పట్టం కట్టబెట్టనున్నారని మరోమారు నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో తమ మద్దతు బిజెపికే అని ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నాయకులంతా బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, నాయకులు శ్రీకాంత్ ముత్యాలు, బిజెపి నాయకులు గోగికార్ రమేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో తాగునీటి సమస్యకై రోడ్డెక్కిన గ్రామస్తులు

– స్పందించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**రాజాపూర్ మే 07 ( ప్రజాజ్యోతి ):-** రాజాపూర్ మండల కేంద్రంలోని 3వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్య విషయమై మంగళవారం ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఎస్సీ కాలనీలోని మైసమ్మ ఆలయం సమీపంలో ఉన్న భగీరథ నీటి ట్యాంకు నుంచి తమకు నీరు సక్రమంగా రావడంలేదని, ఎవరికి విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. రాజాపూర్ మండల కేంద్రంలో నీటి సమస్యను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మచ్చేందర్, గ్రామ కార్యదర్శి గోపాల్ నాయక్ సమక్షంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ప్రతిభ పాఠశాల సమీపంలో గల మిషన్ భగీరథ ట్యాంకు నుంచి మూడో వార్డుకు ఓ పైపులైనును ఏర్పాటు చేశారు. నీటి సమస్యకు పరిష్కరించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి, మండల అధికారులకు ఆ వార్డు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

– ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

– ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

– ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల అధ్యక్షులు జంగ నరసింహులు



**కొత్తూరు మే 07 (ప్రజా జ్యోతి)** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామం చలివేంద్ర గూడలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశి చందర్ రెడ్డిని భారీ మెజారితోటి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్ నరసింహులు,కొత్తూరు నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ , పిఎసిఎస్ చైర్మన్ రాజగోపాల్ , తాజా మాజీ సర్పంచ్ రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ రవీందర్ , శేఖర్ గౌడ్ , గ్రామ ప్రజలు యువకులు , తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**(ప్రజా జ్యోతి మే07తలకొండపల్లి)** మండల పరిధి వెల్జాల్ గ్రామ శివారులో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పబ్బతి నరేష్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు 5,000 ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిబీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్‌లివారితో పాటు తదితరులు పాల్గొన్నారు.




# క్యామ మల్లేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

– బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రవి గౌడ్

– క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఇంటింటా విస్తృత ప్రచారం

**యాచారం, మే 07 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనున్నారని నల్లవెల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేఆర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నల్లవెల్లిలో కాసాని రవి గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేసిందని గతం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలను వివరించగా మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోరుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులే టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరిలో ఈటలదే గెలుపు



కా(ప్రా జవహర్ నగర్ మే 7 (ప్రజా జ్యోతి ) మల్కాజ్గిరి నియోజకవర్గం లోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఇక్కడ పెద్దగా ఎవరికీ తెలియదు అన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ, మల్కాజ్గిరి లో ఈటల రాజేందర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నాన విషయం వాళ్ళకి తెలుసని అన్నారు. మల్కాజ్గిరి లో నేను ఉంటే మల్కాజ్గిరి గుర్తింపుతో పాటు రోడ్డు వ్యవస్థ, రైల్వే లైన్లు, ఇండస్ట్రియల్ కార్డియార్లు, విద్య వైద్యం వస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు అని అన్నారు. గతంలో ఎవరు ఎక్కడ టెంట్ వేసి ఉద్యమాలు చేసిన నేను వారికి మద్దతుగా నిలిచిన సంగతి మీకు తెలిసిందే, అంగన్వాడి వర్కర్లు మొదలుకొని ఆశా వం-ర్కర్లు,ఆర్టీసీ ఉద్యోగులు,మున్సిపల్ ఉద్యోగులు వంటి వారు సమ్మెలు చేసినప్పుడు అధికార పార్టీలో మంత్రిగా ఉండి కూడా వారికి మద్దతుగా నిలిచానన్నారు. నేడు ప్రభుత్వ ఉద్యోగులు కూడా బిజెపికి సంపూర్ణ మద్దతు అందిస్తున్నారు అని అన్నారు. నేను పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన తర్వాత జవహర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న డంపింగ్ సమస్య, రోడ్లు, అంతర్గత మురికి కాలువల నిర్మాణం, ఇండ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూపురేఖలు మార్చి మంచి పట్టానని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజీ ఆచారి పాల్గొని మాట్లాడుతూ హిందూ అనే హిందూ బంధువులు అందరూ బిజెపికి ఓటు వేసి సనాత ధర్మాన్ని కాపాడాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు కమల్ చారి, గణేష్ చారి, తాటికొండ శ్రీరాములు, దయాకర్ చారి, సాయోజు రాజశేఖర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో బిజెపి ఇంటింటి ప్రచారం

- కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయం తథ్యం
- చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి



చేవెళ్ల మే 07( ప్రజా జ్యోతి): చేవెళ్లలో బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం బిజెపి నాయకులు చేవెళ్లలో బాలాజీ నగర్ గణేష్ నగర్ కాలనీలలో మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... లోకల్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కొరకు కొండను గెలిపించాలన్నారు. దేశంలో ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మోడీ మరోసారి ప్రధాని కావాలంటే రాష్ట్రంలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. మోడీతోనే దేశ రక్షణ సాధ్యమన్నారు. చేవెళ్లలో కొండను భారీ మెజార్టీ గెలిపించుకొని మోడీకి గిఫ్ట్ గా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైభవ్ రెడ్డి, శ్రీనివాస్, చేగురి ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్, ప్రకాష్, అభిలాష్ రెడ్డి, కరుణాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద

# చేపట్టిన పనులను పాఠశాలలు తెరిచేలోపు పూర్తి చేయాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన పనులను పాఠశాలలు తెరిచే లోపు పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం టేక్రియాల్ లోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను, మున్సిపాలిటీ నర్సరీని, టేక్రియాల్ చౌరస్తాలో ఉన్న అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పనులు పురోగతిని పరిశీలించి పాఠశాలలో చేపడుతున్న మ-రమ్మత్తు, ప్రహరీ గోడ మరమ్మతు పనులు టాయిలెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం మునిసిపల్ నర్సరీలో పెంచుతున్న వట్టివేరు మొక్కలను పరిశిలిస్తూ ఔషధ గుణాలు కలిగినఈ మొక్క ప్రాశస్త్యం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. ఈ మొక్కను చెరువుకట్టలపై పెంచడం వల్ల చెట్టు వేర్లు 10,15 అడుగుల వరకు క్రిందికి వెళ్లి బుంగ పడకుండా కట్ట బలంగా ఉంటుందని అన్నారు. అనంతరం టేక్రియాల్ చౌరస్తాలో గల అంతర్ జిల్లా చెక్ పోస్టును సందర్శించి స్టాటిక్స్ సర్వేలెన్స్ బృందంతో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఇంజనీరింగ్ అధికారులు సుబ్బారాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి

# రూ.కోటి ఎక్స్గ్రేషియా చెల్లించాలి: డాఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



(ప్రజా జ్యోతి మే07/ తలకొండపల్లి) కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం మితిమీరిన వేగంతో బైక్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందడం దురదృష్టకరమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా. ఆర్. ఎస్ ప్రవీణ్కుమార్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్లో ఎమ్మెల్యే వాహనం అత్యంత వేగంతో గ్రామీణ రోడ్లపై మితిమీరిన వేగంతో అడ్డూ అదుపు లేకుండాప్రయాణించడంతో బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు పబ్బతి నరేష్, బైరవపాక పరుశరాములు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు. ప్రమాదానికి కారకులైన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, వాహనం నడిపిన డ్రైవర్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. మృతుల కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కనీసం వాళ్ల కుటుంబాలను ఆదరించే నాథుడు కరువయ్యాడని విచారం వ్యక్తం చేశారు. శవాన్ని కూడా ఫ్రీజర్లలో పెట్టలేని ఆసుపత్రి సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితుల కుటుంబం పిల్లలను ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి ప్రత్యేకంగా కేటాయించి చదివించాలని అన్నారు. వారితో పాటు కర్తల్ జడ్పిటిసి దశరథ్ నాయక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో జోరు అందుకున్న కాంగ్రెస్ ప్రచారం

- వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- తాజా మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్



కొత్తూరు మే 07 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంటుంది. కాంగ్రెస్ ప్రచారానికి గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తాజా మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి గెలుపు కోసం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,ఎంపిటిసి దేశాల అంజమ్మతో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ప్రచారం



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 07 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోనీ 86 వ బూత్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. అదేవిధంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల అధిష్టానం మేరకు ప్రజలతో మమేకమై కష్టనష్టాలను తెలుసుకుంటూ వారికి కావలసిన అవసరాలను సేకరించి నమోదు చేసి సహాయ సహకారాలు అందే విధంగా చూడాలని ప్రతి ఒక్క కార్యకర్త శ్రద్ధగా పని చేయాలని పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో గత వారం రోజుల నుండి గడపగడపకు ఇన్చార్జిలతో ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంద భూమయ్య, మంద నరేష్, పాముల శ్రీనివాస్, కుమ్మరి నరేష్, డాక్టర్ అమీన్, ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.